
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 4, ఏప్రిల్ 2025 16 పేజీలు

## పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి



2లో.. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్





హోటళ్ళు, రెస్టారెంట్‌లపై కరువైన అధికారుల నిఘా

జోరుగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు

ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

2 లో..

# ప్రజారోగ్యంతో.. చెలగాటం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. త్రాగే మంచినీళ్ళ, పాలతో పాటు చివరకు ఐస్‌ముక్కలు తయారు చేసే వరకు కల్తీ వస్తువులను తయారు చేస్తూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందున్న జగిత్యాల జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి, ఐదు మున్సిపాలిటీ తో పాటు 20 మండలాలలో హోటల్లు, బిర్యాని సెంటర్లు, చైనీస్ ఫుడ్ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, ఐస్ క్రీమ్ సెంటర్లు ఐస్ తయారు చేసే కేంద్రాలు ఇలా అనేకంగా ఉండగా ఇందులో నాణ్యతలేని ఆహార పదార్థాలు శుభ్రం చేయకుండానే ఆహార పదార్థాల తయారు చేయడం, పాత్రలు పైపులు, ఇనుప సామాగ్రి శుభ్రం చేయకుండానే ఐస్, జూస్ తయారు చేయడంతో వినియోగదారులు అనారోగ్యానికి గురవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



2 లో..

# కలకలం రేపుతున్న బంగారం అక్రమ రవాణా

సౌదీ అరేబియా నుండి ఇండియాకు కిలో బంగారం తరలింపు.. నిందితుల కోసం పోలీసుల గాలింపు

చందుర్తి ఏప్రిల్ 3 ప్రభాతవార్త : సౌదీ అరేబియా నుండి ఏ లాంటి అనుమతులు లేకుండా కిలో బంగారాన్ని అక్రమంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల ద్వారా ఇండియాకు వారం రోజుల క్రితం పంపియగా బంగారం తీసుకొచ్చిన వ్యక్తుల సెల్ ఫోన్ లు కలవకపోవడంతో అట్టి వ్యక్తుల ఆచూకీ లభ్యం కాకపోవడంతో నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతూ బంగారం తీసుకొచ్చిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు, విదేశాల నుండి సుంకం లేకుండా అక్రమంగా బంగారాన్ని తీసుకువచ్చి ఇక్కడ విక్రయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

# చిలికి.. చిలికి.. గాలివానగా మారిన.. చిలకవాగు భూ ఆక్రమణలు..



2లో..

## రంగంలోకి దిగిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం.. నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజల డిమాండ్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నిలువ నీడలేని అభాగ్యులు, పేదరికంలో అదోలోకంలో ఉన్న వారు ఎక్కడైన సర్కారు భూమిలో గుడిసె వేసుకుంటేనే.. పీకి పడేసే ప్రభుత్వ యంత్రాంగం హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సర్కారు భూమి కనిపిస్తే.. అక్కడ ఆర్టీసీ బస్‌లో ఖర్చీఫ్ వేసిన మాదిరిగా ఆక్రమించుకుంటూ, అడ్డదారిలో నిర్మాణాలు చేపట్టి, సంవత్సరం నిండకుండానే లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు గడిస్తున్న భూ అక్రమణలదారులపై హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ రహదారిని ఆనుకుని ఉన్న చిలక వాగు పరిసర భూములను కొందరు భూ అక్రమణదారులు రాజకీయ నేతల సహాకారంతో అధికారుల అక్రమ అడ్డదారులలో నిర్మాణాలు జరుగుతున్న పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో, పటిష్టమైన ఇండ్ల నిర్మాణమే జరిగిపోయింది.

# పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

పోస్టుల భర్తీలో రిజర్వేషన్ తప్పనిసరి

సివిల్ రైట్స్ డే ద్వారా అవగాహన కల్పించాలి

సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే చర్యలు

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

కరీంనగర్,ప్రభాతవార్త:

వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని, ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో ల్యాండ్, ప్రభుత్వ సేవలు, అట్రాసిటీ తదితర అంశాలపై కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని అన్నారు. అట్రాసిటీ కేసులు కోర్టులో నిలబడే విధంగా బలమైన సాక్ష్యాలను పోలీసులు సమర్పించి నిందితులకు శిక్షపడేలా చూడాలని కోరారు. కోర్టు స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీక్షించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అట్రాసిటీ కేసుల్లో వైద్య ఆరోగ్య శాఖ నుండి పెండింగ్ లో ఉన్న అవసరమైన వైద్య నివేదికలు వెంటనే పంపాలని ఆదేశించారు. కులం సర్టిఫికెట్ సమర్పించని కారణంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ జారీ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూమి సంబంధిత కేసులను ఈ నెల 30లోగా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. అంబేద్కర్ విద్యా నిధి పథకం కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సాహకాలకు కావలసిన బడ్జెట్ వివరాలు సమర్పిస్తే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లోను ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా, ఇతర కార్యక్రమాలకు మళ్లించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని, రిజర్వేషన్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రతి నెలా గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి గ్రామస్తులందరిని చైతన్య పరచాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఎజెండా తమకు పంపించాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏవైనా వసతులు, సౌకర్యాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అవలంబించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. కరీంనగర్ బాలసదనంలో పెరిగిన అనాధ ఎస్సీ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా సంక్షేమ అధికారి సబితను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ నిధుల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న బంగారం అక్రమ రవాణా

మొదటి పేజీ తరువాయి..

జోగాపూర్ గ్రామానికి చెందిన బీరయ్య, అనిల్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ బంగారాన్ని తీసుకువచ్చి ఎన్గల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్వారా బంగారాన్ని మాయం చేసినట్లు చందుర్తి మండలం లో ప్రచారం జరుగుతుంది, సౌదీ నుండి బంగారం పంపిన వ్యక్తి ఇండియాలో బంగారాన్ని అప్పగించకపోవడం ఈ వ్యవహారం బయటపడింది, వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఈ సంఘటన కేసు నమోదు కాగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా వారి ఆచూకీ లభ్య కాకపోవడంతో వారి బంధువులను ఆరా తీస్తున్నారు, బంగారం వ్యవహారం కేసుకు సంబంధించి చందుర్తి మండలానికి చెందిన కొంతమంది మాజీ ప్రజాప్రతినిదులు రాజీ కుదిరిచ్చేందుకు బెరసాలు కొనసాగిస్తున్నట్లు తెలిసింది, సౌదీ నుండి అక్రమ బంగారం ఎయిర్ పోర్టు నుండి ఎలా బయటకు వచ్చింది అనే కోణం నుండి విచారణ కొనసాగుతుంది, ఈ విషయమైన పోలీసులను వివరణ కోరగా సౌదీ నుండి అనధికారికంగా బంగారం వచ్చింది వాస్తవమేనని ఈ సంఘటనపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజారోగ్యంతో.. చెలగాటం

మొదటి పేజీ తరువాయి..

ప్రధానంగా వేసవి సీజన్ ప్రారంభం కావడంతో శీతల పానీయాలు, పండ్ల రసాలు తయారు చేసే కేంద్రాల వద్ద దర్జాగా కల్తీ పదార్ధాలను వినియోగిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. దబాల్లో రెస్టారెంట్లపై నిఘా లోపించడంతో కల్తీ నూనె ఇతర నిత్యావసర సరుకులను వినియోగిస్తున్నారు. యూరియాతో పాలు, ఇనుప రస పౌడర్తో టీపొడి, ఇటుకపొడితో కారం, బట్టల సోడాతో చెక్కర, మెటానిల్తో పసుపు పౌడర్, జంతువుల కొవ్వుతో వంట నూనెలు, నాసిరకం వస్తువులతో అల్లం, వెల్లుల్లి పేస్ట్ దూబ్లికేట్ ఇంజన్ ఆయిల్స్ తో సర్వం నిత్యావసర సరుకులు కల్తీ అవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నా ... కల్తీ సరుకుల తయారు చేసే అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఏది కల్తీనో, ఏది అసలిదో గుర్తుపట్టలేని తరహాలో నాణ్యత ప్రమాణాలు కలిగిన బ్రాండెడ్ సరుకులను తలపించే తరహాలో ప్యాకెట్లను తయారు చేసి కల్తీ వస్తువులను జోరుగా విక్రయిస్తున్నారు.

-నాణ్యత గాలికి ..

నిప్పుల కొలిమిగా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు శీతన పానియాల కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే అసలు సమస్య, కల్తీ వ్యవహారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఐస్ను తయారు చేయడానికి ఉపయోగించే నీరును సైతం శుభ్రం చేయకుండానే వినియోగిస్తున్నారు. పాచిపట్టిన పైపుల్లో నీరు, తుప్పు పట్టిన నీరు, యేండ్ల తరబడి నుంచి శుభ్రం చేయని యంత్రాల ద్వారా తయారు చేస్తున్న ఐస్, ఆరోగ్యపరంగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అప్పటికప్పుడు కాస్తంత చల్లదనం నుంచి కానీ, దీర్ఘకాలికంగా అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. ఇంతటి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నా ఐస్ కంపెనీలతో పాటు శీతల పానీయాలు, జ్యూస్లను తయారు చేసే సందర్భంలో కల్తీ పదార్ధాలను కలుపుతూ కొంతమంది వ్యాపారస్తులు అందిన కాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న హోటల్లు టిఫిన్ సెంటర్లు చైనీస్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లు జ్యూస్ సెంటర్లు ఐస్క్రీం తయారు చేసే కేంద్రాలు, కల్తీహార పదార్థాలు పాల పదార్థాలు తదితరవాటిని తనిఖీలు నిర్వహించి కల్తీ నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చిలికి.. చిలికి.. గాలివానగా మారిన.. చిలకవాగు భూ ఆక్రమణలు..

మొదటి పేజీ తరువాయి..

ఈ నిర్మాణాలపై వాగు పెద్దమోరి ఇరువైపుల భూమిని సర్వే చేయాలని ఆక్రమించుకున్న భూములను సర్కారు స్వాధీనం చేసుకోవాలని ముదిరాజ్ మహాసభ కొద్ది రోజుల క్రితం జిల్లా అధికార యంత్రాగానికి విజ్ఞప్తి చేసింది. ఈ సంఘటనలు పత్రికలలో, టీవిలలో, సామాజిక మాద్యమాలలో బహిర్గతం కావడంతో స్పందించిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం చిలకవాగు భూ అక్రమణలపై గురువారం ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, జిల్లా సర్వే అధికారులు డిఐ ఎండి ఫయాక్ అలీ, మండల సర్వేయర్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, కార్యదర్శి రామ్కీ, ఇరిగేషన్ అధికారులు సాయికిరణ్ పలువురు పట్టణ వాసులు అక్రమ నిర్మాణాలను అధికారులకు చూపించి, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కబ్జాకు గురైన ప్రాంతాలను సర్వే చేయించడంతో చిలక వాగు కథ పట్టణంలో చిలికి చిలికి గాలివానగా మారింది. భూ కబ్జాదారులు వాగుకు ఇరువైపుల స్థలాలను అక్రమించి, మరికొన్ని చోట్ల మట్టితో పూడ్చి పర్మినెంట్ కట్టడాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చిలక వాగు ప్రభుత్వ భూ అక్రమణ గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పట్టణంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు ఉన్న వారు కన్నెత్తైన చూడకపోవడంతో, మున్సిపాలిటీ, రెవెన్యూ యంత్రాంగం పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు చోట్ల అక్రమించుకుని కట్టుకున్న నిర్మాణాలకు వక్రమార్గంలో ఇంటి నెంబర్లు పొంది, కరెంట్ కనెక్షన్లు పొంది, అమ్ముకున్నారన్న ఆరోపణలు పట్టణంలో దుమారమే రేపుతుంది. హుజురాబాద్ పట్టణంలో పలు సామాజిక వర్గాల ప్రజలు నిలువ నీడలేక ఇప్పటికి చెట్ల నీడన, పుట్టల నీడన, సర్కారు కూలిపోయిన భవనాల నీడన, రేకుల షెడ్లలో, పూరిగుడిసెల్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. అలాంటి వారికి అందకుండా భూ కబ్జా మాఫీయాలు హుజురాబాద్ పట్టణంలో రాజ్యమేలుతున్నాయని, ముదిరాజ్ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమించుకున్న కోట్ల రూపాయల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కాపాడాలని, అక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొలిపాక సమ్మయ్య జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేసారు. ఈ చిలక వాగు భూ అక్రమణలతో పాటు పట్టణంలో ప్రభుత్వ శిఖం భూములను పట్ట భూములలో కలుపుకుని, కొట్లరూపాయలు కుల్లగొడుతున్న భూ బకాసురులపై జిల్లా అధికార యంత్రాంగం నిజానిర్ధారన జరపాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# రాయికల్ పట్టణంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర

రాయికల్ ప్రభాతవార్త:

ఈరోజు కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర చేపడుతుంది ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించింది మహాత్మా గాంధీ నిరుపేద వర్గాల హక్కులకు సంబంధించి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకువచ్చారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలోచన దళితులకు గిరిజనులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీది ఒకటే నిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించడం మన నిబద్ధత రాజ్యాంగ విలువలను గౌరవించడం మననిబద్దత రాజ్యాంగాన్ని గౌరవించినప్పుడు మాత్రమే నైతిక విలువలను గౌరవించబడతాం నైతిక విలువలకు గౌరవం ఇవ్వాలి అంటే రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత ప్రజా పంపిణీ వ్యవస్థ నిరుపేద వర్గాలకు నిత్యావసర వస్తువులు ప్రభుత్వపరంగా పంపిణీ కార్యక్రమం దేశంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని అందరికీ ఉన్నది కానీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని రూపొందించారు దానికి అనుగుణంగా పేదవాడికి ప్రధానంగా నిత్యవసర వస్తు బియ్యం బియ్యం పంపిణీలో కొంత మంది మేము ఇంత ఇస్తున్నాం అని మాట్లాడుతున్నారు ఎవరు ఇచ్చేది ఎం లేదు ఎవరు ఎవరి ఇంట్లో నుండి ఇవ్వడం లేదు భరించే ఆర్థిక భారం ప్రధానంగా మోసేది ప్రజలు పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలి అన్న ఆలోచన దేశంలో ఉన్న ఏ రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదు కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఆలోచన చేసింది ఈరోజు కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ యాత్ర చేపడుతుంది ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించింది మహాత్మా గాంధీ నిరుపేద వర్గాల హక్కులకు సంబంధించి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకువచ్చారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలోచన దళితులకు గిరిజనులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీది ఒకటే నిబద్ధత రాజ్యాంగాన్ని గౌరవించడం మన నిబద్ధత రాజ్యాంగ విలువలను గౌరవించడం మననిబద్దత రాజ్యాంగాన్ని గౌరవించినప్పుడు మాత్రమే నైతిక విలువలను గౌరవించబడతాం నైతిక విలువలకు గౌరవం ఇవ్వాలి అంటే రాజ్యాంగ విలువలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత కాంగ్రెస్ పార్టీ యొక్క బాధ్యత కాంగ్రెస్ పార్టీ యొక్క ఆలోచన విధానం ఆ విధంగా ఎవరైతే రాజ్యాంగ విలువలను గౌరవిస్తారో వారే నిజమైన కాంగ్రెస్ వాది రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించే ప్రయత్నం చేసేవారు ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కాదు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడు అదే ఈ రోజు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ , మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడకుంట్ల వర్షిని,సామల్ల లత,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, జిల్లా మైనార్టీ ఉప అధ్యక్షులు మున్ను , యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,గడ్డం గంగారెడ్డి,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్,భూమా గౌడ్,కోల రవి, ఆనందం,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్,అశోక్,రాజీవ్,సాగర్,వాసం దిలీప్ , నరసింహ రెడ్డి , జక్కుల రవి , తాటిపాముల రవి , కట్ల నర్సయ్య , శివ , రాజేష్ , వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చింది నాడు ఎన్టీఆర్.. నేడు రేవంత్ రెడ్డి

## సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఓదెల మండల కేంద్రం తో పాటు కొలనూరు గ్రామం లో ఉన్న రేషన్ దుకాణలల్లో గురువారం స్థానిక నాయకులతో కలిసి ఓదెల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ. 2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, ఈనాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. దేశంలో 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోనైనా సన్న బియ్యాన్ని పంపిణీ చేసిన దాఖలాల లేవని మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అనే వారు కొనియాడారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడుతుందని పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను 10 సంవత్సరాలు దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు అదేవిధంగా ముందుగా బిజెపి మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని ఎమ్మెల్యే విజయ్ రమణారావును కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రధానమంత్రి ఫోటో పెట్టటానికి ఎలాంటి అభ్యంతరం లేదని దీనిని బిజెపి నాయకులు గమనించాలని గుర్తు చేస్తూ అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కన్నా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించారని ప్రజల అభివృద్ధిని మరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష కోట్ల పైన నిధులు మంజూరు చేశారని తెలంగాణ రాష్ట్రం కు ఎలాంటి మంజూరు లేవాలి మన తెలంగాణ రాష్ట్రానికి అందులో 20 వేల కోట్లు మంజూరు చేయాలని బిజెపి ఎంపీ లకు బిజెపి నాయకులు తెలిపి మంజూరుకు కృషి చేయాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు,మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ పిట్టల రవికుమార్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి ,బోడకుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపతి సదానన్నద పడాల రాజు పచ్చిమట్ల శ్రీనివాసు గౌడ్ వంగ రాయమల్లు నాగపురి రవి చింతం కుమారస్వామి కొంర్డ లక్ష్మణ్ దాసరి కోటి మార్క సతీష్ రాపల్లి రాజయ్య సూత్రాల శ్రీనివాస్ రాచర్ల రాకేష్ గడి గొప్పు ల సంతోష్ ,రెడ్డి రజినీకాంత్, మీనుగు సంతోష్ చొప్పరి రాజయ్య పుప్పాల శంకర్ రాగిడి రవీందర్ రెడ్డి అమ్ముల బిక్షపతి యాదవ్ బైరి రవి, ఢిల్లీ శెంకర్,, లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి సాధిస్తాం

**- పేదల లబ్ది కోసమే సన్న బియ్యం పంపిణి**

**- ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం**

**- చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రజాభివృద్ధియే ధ్యేయంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో లేని అభివృద్ధి పనులు ఈ ఏడాది కాలంలో చేపట్టి ప్రజా ఆశీర్వాదాన్ని పొందామని.. ప్రజల ఆశీర్వాదం ఉంటే రాబోవు నాలుగు సంవత్సరాలలో మరింత అభివృద్ధి సాధిస్తామని అన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి విషయంలో ప్రతి సమస్యపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ప్రజా సంక్షేమం కోసం ప్రజాక్షేత్రంలో ఎలాంటి షరతులు లేకుండా పనిచేస్తామని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మీ ్మ, షాదీ ముబారక్ చెక్కులు 30,03,480 రూపాయల విలువగల చెక్కులను 30 మంది లబ్ధిదారులకు అందజేశారు. అదే విధంగా గత కొన్ని రోజుల క్రితం కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు బాబు అనే రైతుకు చెందిన పాడి ఆవు పెద్దపులి దాడిలో చనిపోగా యజమాని అయినా గుండు బాబుకి అటవీశాఖ తరఫున 35 వేల రూపాయలు నష్టపరిహారం చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, కొడిమ్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, పాక్స్ చైర్మన్ కొడిమ్యాల మేన్నేని రాజనర్సింగరావు, మాజీ కేడిసిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప, ఆర్ఐ కరుణాకర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గులాం మొయినుద్దీన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కుల

## అనాథ పిల్లలకు ఆర్ధిక సహాయం అందజేత

జగిత్యాలటౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన అలవాల గంగాధర్ సరోజ దంపతుల పిల్లల చదువు కోసం సూరజ్ శివశంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 5000 రూపాయలు అనాథలైన పిల్లలు దీప్తి సుశీల కు అందించారు

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భూమికోసం భుక్తి కోసం పోరాడిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోలపురం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ కోసం పోరాడి రజాకార్ల తూటాలకు తొలి అమర వీరుడైనాడని దొడ్డి కొమురయ్య ఆశయాలు తెలంగాణ ప్రజలు కొనసాగించాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రాజయ్య రమేష్, లింగాల అజయ్, గుండు మహేష్, పెంట రామయ్య, కొత్తూరి ఆనందం, రాములు, శంకర్, గుండు లచ్చయ్య, లింగంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ శివారులోని ఓ రహస్య ప్రదేశంలో అదే గ్రామానికి చెందిన లోకిని పోచయ్య అనే వ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నాడనే సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వి. శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆ కేంద్రం పై దాడి చేసి 10 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకొని 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, పోలీసులు కుమార్ యాదవ్, కమలాకర్, సంతోష్, సాయి, కాసింబీలు పాల్గొన్నారు.

## పొత్తూరులో ఉపాధి హామీ కూలీ మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండలములోని పొత్తూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి గురువారం మృతి చెందిన ఘటన గ్రామస్తులను కలసి వేసింది. సంబంధిత అధికారుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దయ్యాల లింగయ్య( 70) సంవత్సరాలు కూలి పని నిమిత్తం ఉదయాన్నే వెళ్ళాడు.పనిలో నిమగ్నమైన మృతుడు ఉదయం 11 గంటల సమయములో హఠాత్తుగా గుండెపోటుకు గురి అయ్యాడని ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనాన్ని రప్పించి సిరిసిల్ల ప్రభుత్వ తరలించారు. ఆసుపత్రిలో డాక్టర్లు పరిశీలించగా అప్పటికే గుండెపోటుతో చనిపోయాడని నిర్ధారించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మండల ఎంపీడీవో శశికళ, ఏపీవో చంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వెళ్లి మృతికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తామని ఎంపిడిఓ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన దేవి చంద్రయ్య తండ్రి పేరు నడిపి రాజయ్య 59 సంవత్సరాలు గురువారం రోజున ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పోరండ్ల గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలోకి నడుచుకుంటూ వెళుతుండగా అప్పటికే తెగిపడి ఉన్న ఎల్ టి కరెంట్ వైర్ ని గమనించకుండా పొలం ఒడ్డుపై నడుస్తూ ఉండగా కరెంటు వైర్ కాళ్లకు తాకడంతో షాక్ తగిలి ప్రమాద స్థలంలోని మృతి చెందాడు మృతుడి భార్య దేవి లక్ష్మి ్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వతహాగా నేత్ర వైద్యులు అయిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో పాల్గొన్నారు. ఏప్రిల్ నెల 3,4,5,6 తేదీలలో న్యూ ఢిల్లీ లోని యశోభూమి లో జరుగుతున్న ఈ ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. వారితో పాటు కోరుట్ల కు చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

# కోరుట్లలోని స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**



**కోరుట్ల, ప్రభాతవార్త** గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి అన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోరుట్ల లోని స్కానింగ్ సెంటర్లను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐలాపూర్ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసే టప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదని, లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లింగ నిర్ధారణ చేయబడదని ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరిచబడతాయన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, అంబేద్కర్ జయంతోత్సవాలను విజయవంతం చేయాలి



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** భారత దేశ ఔన్నత్యాన్ని దశ దిశల విస్తరించి అణగారిన ప్రజల హక్కులు సాదించి దేశ పౌరుల మహోన్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, డా. బి ఆర్ అంబేద్కర్ గార్ల జయంతోత్సవాలను ఘనంగా విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డిలు పిలుపు నిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆద్వర్యంలో ఏప్రిల్ 5 న దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, 11 న దేశ పౌరులకు విద్యానే ప్రధానమని తన జీవితాన్ని అంకితం చేసిన మహత్మ జ్యోతిబా పూలే, 14 న భారత రాజ్యాంగ నిర్మాత, విశ్వజ్ఞాని డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా ఎలాంటి లోటు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ ఎచ్ ఎఫ్ పట్టణ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, మాల సంఘం అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, కార్యదర్శి బలిజ సంతోష్, నాయకులు సామల్ల వేణుగోపాల్, గొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అమరజీవి దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకై పోరాడుదాం



కోరుట్ల, ప్రభాతవార్త

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పు కనిక తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకై కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ భవన్లో తెలంగాణ సాయుధ రైతాంగ సమరశీల పోరాటంలో తొలి అమరుడు గా చరిత్రలో నిలిచిన అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రలు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అలాగే కొమరయ్య పేరున యూనివర్సిటీ కి పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై విగ్రహాలు పెట్టాలని నేటి తరానికి వారి చరిత్ర తెలిపే విధంగా ప్రభుత్వం అధికారికంగా జయంతోత్సవం నిర్వహించాలని తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ నేతలు సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం వృద్ధుల సంక్షేమ సంఘం నేతలు చిన్న విశ్వనాథం రాస భూమయ్య రాచకొండ పెద్ద దేవయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు చింత భూమేశ్వర్, గంగాధర్, రాడం అశోక్, గోపం లక్ష్మీ మ్రనారాయణ, సాంబార్ మహేష్, కొక్కుల గంగాధర్, అందే వంశీకృష్ణ, వడ్లకొండ తుకారం, రామిల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కేపీఎస్ వార్షిక క్రీడోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




క్తోరుట్ల పట్టణంలోని పబ్లిక్ స్కూల్లో వార్షిక క్రీడోత్సవాన్ని పోతని భూమయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యా సంవత్సరం పూర్తి అవుతున్నందున విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి విద్యా సంవత్స రమంతా పాల్గొన్న వివిధ క్రీడలు, క్రీడాపోటీల్లో తమ ప్రతిభను కనబరి చినందుకు గాను మెడల్స్, సర్టిఫికేట్లు మరియు బుహుమతులు తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచటమే కాకుండా, క్రమశిక్షణ, సమూహ భావన, పట్టుదల వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్తం అలవరుచుకొని విద్యలో కూడా ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను వసూల్లో కోరుట్ల రాష్ట్రంలో 6 స్థానం

**కోరుట్ల, ప్రభాతవార్త** రాష్ట్రం లో ఆస్తి పన్ను వసూలు లో టాప్ 6 లో స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ నిలిచింది. ఈ సందర్భంగా సిడిఎంఏ చేతుల మీదుగా కమిషనర్ మారుతి ప్రసాద్ అవార్డును అందుకున్నారు. కోరుట్ల ఆస్తిపన్ను వసూల్లో 89.82!! శాతం వసూలు చేసి రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది. అవార్డు వచ్చేందుకు సహకరించిన కోరుట్ల మున్సిపల్ పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఐదు శాతం రాయితీతో గర్ పట్టి వసూల్ కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. కోరుట్ల మున్సిపాలిటీ కి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.




# గుమ్లాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో రాష్ట్రా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన ప్రజల ఉన్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా సన్నబియాన్ని రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీలో దేశం లోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనంతరం గుమ్లాపూర్ గ్రామంలోని అంబెడ్కర్ సంఘ భవనం యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి 2 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం, బి.సి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యం రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సూరినేని అరుణ్ రావు, ఉషాకోలా పరమేశ్వర్, కొత్తపల్లి శంకర్ , భైకం గంగామల్లయ్య, మంద రంజిత్, మంద వెంకటేష్, కుర్మ రాజు, అడ్లగట్టు సురేష్, మంకాళి రాజాం, తెడ్డు గంగారాం, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి

కోరుట్ల, ప్రభాతవాక్తోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో బలిజ పద్మ రాజారెడ్డి 16 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో వార్డుకు సంబంధించిన రేషన్ షాపులో గురువారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు ఒక చారిరాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలందరికీ ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం అనేది చాలా అభినందనీయన్నారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, సన్నబియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి , కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు లకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మాజీ కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీ మ్రనారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, అజార్ ,చిట్యాల సందీప్, ఉయ్యాల శేఖర్, కండ్లే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే జగిత్యాల నుండి కరీంనగర్ నాలుగు లైన్లు రోడ్డు త్వరగా పూర్తి చేయాలి

**మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ రఘు**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



జగిత్యాల నుండి కరీంనగర్ నేషనల్ హైవే "563" నాలుగు లైన్ల రహదారి ని త్వరగా పూర్తి చేయాలని కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కిజగిత్యాల మున్సిపల్ 35 వార్డు తాజా మాజీ కౌన్సిలర్ హను మండ్ల జయశ్రీ రఘు గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూజగిత్యాల పట్టణ , కరీంనగర్ పట్టణాన్ని కలుపుతూ ఉన్న మండలాల ప్రజలు , గ్రామాల ప్రజల దశాబ్దాల కల అయినటు వంటి ఈ రోడ్డును 2014 లో గుర్తించినప్పటికీ గతంలో ఉన్న ఎం పి పట్టించు కోకపోవడంతో బి జె పి . కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిగా మీరు కరీంనగర్ ఎం పి గా గెలవడంతో ఇక్కడి ప్రజలు అందరు కూడ మా కల నేరవేరుతుందని అనుకున్నా ప్రజల కలలు, కల్లలు గానే మిగిలి పోయాయి. మొన్నటికి మొన్న ప్రధాన మంత్రిగా "3వ " సారి "నరేంద్ర మోదీ" బాధ్యతలు తీసుకున్న "100" రోజుల ప్రణాళికలో భాగంగా ప్రమాదకరముగా ఉన్న రోడ్లు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా రోడ్లను గుర్తించిన రోడ్లలో మన జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్డును గుర్తించి "100" రోజుల లోపు పనులు మొదలు పెట్టాలని చెప్పిన ఇప్పటి వరకు పనులు మొదలు కాక పోవటం చాల బాధాకరం. జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్ కు ఇప్పటి వరకు పూర్తిస్థాయి భూసేకరణ కాలేదని , ఇప్పటి వరకు నాలుగు సార్లు టెండర్లు పిలిచినారని వాటిని రద్దు పరుస్తు వస్తున్నారు. ఈ రోడ్డు అయ్యే ఖర్చు మొదటి అంచనా 1503 కోట్ల రూపాయలుగా తిరిగి మళ్ళీ టెండర్ అంచనా వేయగా రూ., 2,151కోట్లకు అంచనా, జూన్ 2024 నాటికి అంచనా విలువ 2, 300 కోట్ల రూపాయలకు చేరుకుంది, సంవత్సరాలు గడిచిన కొద్ది అంచనా విలువ పెరుగుతూ వస్తుంది. కానీ, ప్రజలకు అవసరమయిన రోడ్డు పనులకు టెండర్ కాకపోవడం శోచనీయం. వేలాది వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో నిత్యం ఎక్కడో ఒక కాడ రోడ్డు ప్రమాదం జరుగుతూ కొన్ని వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మీరు ఇప్పటికైనా పూర్తి స్థాయి బాధ్యతగా తీసుకొని సమయాన్ని వెచ్చించి భూసేకరణ పూర్తి చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంబించే విధంగా చర్యలు చేపట్టాలని జగిత్యాల ప్రజలు , జగిత్యాల నుండి కరీంనగర్ వరకు ఉన్న ప్రజలందరి పక్షాన కోరుతున్నాను

# దొడ్డు కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి


*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

పోరాటాల వీరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుదొడ్డి కొమురయ్య విగ్రహానికి గురువారం. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి నివాళులు అర్పించారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య 90 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...సాయుధ పోరాటం లో పాల్గొని అప్పటి పెట్టుబడి దారుల వర్గాలకు భూస్వామి వర్గాలకు వ్యతిరేకంగా రైతు కూలీలతో సంఘటితంగా ఉద్యమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లినటువంటి గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య దొడ్డి కొమరయ్య కానీ చాకలి ఐలమ్మ కానీ సర్వాయి పాపన్న కానీ వీరంతా కూడా సంఘటితంగా ఉంటే మనం సాధించలేనిది ఏది ఉండదు అని తెలియజేప్పే విధంగా పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా భూస్వామ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి యోధులు దొడ్డి కొమరయ్య అటువంటి దొడ్డి కొమరయ్య ను మనం ఆదర్శంగా తీసుకోవాలిఆనాడు హైదరాబాద్ రాష్ట్ర విమోచనతోని ఒక విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం పడేది అని చెప్పక తప్పదు హైదరాబాద్ రాష్ట్ర విమోచనం తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడం కానీ చివరికి తెలంగాణ ఏర్పాటు తోని మన ప్రాంతం అంత అభివృద్ధి లో ముందుకు పోవడం జరుగుతుంది అని భావించి తెలంగాణ రాష్ట్రం సాదించుకోవడం జరిగిందో అన్నింటికి హైదరాబాద్ రాష్ట్ర విమోచనం సాయుధ పోరాటం సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య గారు వారికి నివాళులర్పించి వారిని ఆదర్శంగా తీసుకొనే విధంగా విజయపురి వాస్తవులు గాని ప్రాంతానికి చెందినటువంటి యొక్క కురుమ సోదరులే గాని అందరూ కూడా వర్గం ఒక కులము అని కాకుండా అందరికీ ఆదర్శప్రాయుడు దొడ్డి కొమరయ్య గారు వారిని ఆదర్శంగా తీసుకొని మనమంతా నిమిన వర్గాలకు అండగా నిలబడే విధంగా ముందు పోవాలని అన్నారుఈ కార్యక్రమంలో చెట్టే గంగాధర్ , చెట్టే భార్గవ్ , మహేందర్ , రెడ్డి , గంగమల్లు , కొమురయ్యా , మల్లారెడ్డి , మహేష్ , అజయ్ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ , సేవదల్ విభాగం ముఖేష్ కన్నా , అభి , ప్రకాష్ , సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు



# తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య


*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:*



తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య అని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత కీర్తించారు. గురువారం కలెక్టరేట్ కాంప్లెక్స్ కార్యాలయ సముదాయం లో సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. టీ బీసీ జేఏసి అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెట్టిచాకిరి, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన తొలి సాయుధ పోరాట వీరుడు కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొమురయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు దయ్యాల మల్లారెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొంసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిని సునీత, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఆయా సంఘాల నాయకులు బండ శంకర్, ముఖేష్ ఖన్నా, దుమాల రాజ్ కుమార్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కలెక్టరేట్ ఏ.ఓ.హాదాబ్ హకీమ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో అఖండ సాయి నామ సప్తాహం

*జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:*



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో శ్రీరామనవమి పురస్కరించుకొని నిర్వాహకులు ఎనిమిది రోజులపాటు అఖండ సాయి నామ సప్తాహం ఏర్పాటు చేశారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. 31032025 సోమవారం నుండి0704 2025 సోమవారం వరకు ఈ అఖండ సాయి నామ సప్తాహం జరుగుతుందని, పగలు స్త్రీలు, రాత్రి పురుషులు, ఈ అఖండ సాయి నామ భజన చేస్తారని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న భక్తులందరికీ నిర్వాహకులు టీ, అల్పాహారం, భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారం రోజులపాటు నిర్వి రామంగా ఈ సాయి నామ భజన చేయడం వల్ల అనేక శుభాలు, కలుగుతాయని, ఆచార్యులవారు చెప్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార్కైలాసం, తవుటు రవిచంద్ర, యాదగిరి మారుతీరావు, రామకిషన్ రావు, కడలి రామకృష్ణ, కంచి కిషన్, సిరిపురం రాజలింగం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, వివిధ సత్సంగాల సభ్యులు పాల్గొన్నారు. గురువారం సందర్భంగా 500 మంది అన్నప్రసాదంలో పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ సాయినామ సప్తాహంలో పాల్గొంటున్నారు.

జగిత్యాల వార్త

# స్కానింగ్ సెంటర్ ల ఆకస్మిక తనిఖీ

**గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేస్తే చట్టరీత్యా నేరం**

**నిషేధిత చట్టం 1994 ప్రకారం చర్యలు**

**జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోరుట్ల లోని స్కానింగ్ సెంటర్లను, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐలాపూర్ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, హెల్త్ సూపర్వైజర్ ఇందివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్3,ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారితో కలసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. వెట్టిచాకిరి విముక్తి, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి.నర్సింహస్వామి, మైనార్టీ,ఎస్సి సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, బిసి కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించాలి

*మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:*

మండలంలోని గుండెపూడి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపూడి గ్రామంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం మినరల్ ప్లాంటు ఏర్పాటు చేయడమే అన్నారు. జాతీయ ఉపాధిహామి నిధుల కింద గుండెపూడి నుండి సబ్లెడు మధ్య రోడ్డు పనులు పూర్తిచేయాలన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శం

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని మనందరం ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు తుల ఉమ అన్నారు. మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం, దొడ్డి కొమురయ్య 98వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తి కోసం దొడ్డికొమురయ్య చేసిన సేవలను స్మరించు కుంటూ, ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని, కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలని అన్నారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలకొరిగి, నిరంకుశ పాలన నుండి స్వేచ్చా వాయువులు పీల్చేందుకు, తెలంగాణ ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప ఉద్యమ నేత అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా కురుమ కుల చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుల రాజేందర్, కథలాపూర్ మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎంపీపీ లు మారు సాయిరెడ్డి, తొగిటి అంజయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు ఇళ్లేందుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, బీజేపీ మెట్పల్లి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు చౌటుపల్లి లావణ్యఅంజయ్య, నేరెళ్ళ శ్రీధర్, పిఏసిఎస్ చైర్మన్ కేసీరెడ్డి నవీన్ రెడ్డి, ఎన్ ఆర్ ఐ గడ్డం గంగారెడ్డి, విడిసి అధ్యక్ష, ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, గడ్డం చంద్ర శేఖర్, నాయకులు తుమ్మల రాజారెడ్డి, బండ రాజేందర్, చిలివేరి దిలీప్ గౌడ్, దుద్దుల తిరుపతి, పసుల సుమన్, కానకట్టు శేఖర్, మెడిచెలిమేల రవి, ప్రదీప్, కసాడి తిరుపతి, లక్కం మహిపాల్, మొండి సంబార్ ముత్తయ్య, రెడ్డి, మొండి మురళి, మహేష్ , భూమేష్, ప్రశాంత్, ఆయా మండలాల అధ్యక్షులు, జిల్లా కురుమసంఘం నాయకులు, ఆత్మకూర్ కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## విద్యార్థులకు మైక్ సెట్,నోట్ బుక్స్ విరాళం

మెట్ పల్లి,(మల్లాపూర్)ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సాతారం ప్రభుత్వ పాఠశాలను గురువారం కోరుట్ల యూనిమోని బ్రాంచ్ మేనే జర్ కోడిపెల్లి నరేష్, టీమ్ సభ్యులు సందర్శించి విద్యార్థుల కోసం మైక్ సెట్, నోట్ బుక్‌లను విరాళంగా అంద చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి భూమేశ్వర్, సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. ఇది కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడం, అర్థవంతమైన సమావేశాలను సులభతరం చేయడం ద్వారా విద్యార్థులకు, పాఠశాల సమాజానికి నిస్సందేహంగా ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. విద్యా పురోగతిని పెంపొందించడానికి వ్యక్తులు వారి విద్యా ఆకాంక్షలను సాధించడానికి శక్తినిచ్చే వనరులను అందించడానికి మా నిబద్ధతను మేము పునరుద్ఘాటించాలనుకుంటున్నాని అన్నారు. ఈ నిబద్ధతకు అనుగుణంగా, యునిమోని ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు విదేశీ విద్య స్కాలర్‌షిప్‌లను సులభతరం చేస్తోందని, ఇంకా విద్యా వ్యవస్థకు నిరంతర మద్దతును అందించడానికి భవిష్యత్తులో సమాజ అవసరాలను తీర్చడానికి యునిమోని సిద్ధంగా ఉందని మేనేజర్ హామీ ఇచ్చారు. అనంతరం మేనేజర్, సభ్యులను పాటశాల బృందం శాలువాతో ఘనంగా సన్మనించారు.

## తోటి కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికుడైన కారం లక్ష్మణ్ భార్య కారం రచన అనారోగ్యం కారణంగా గత వారం రోజుల క్రితం మరణించడం వలన పారిశుద్ధ్య సిబ్బంది అందరూ కలిసి ఆర్థిక సహాయని రూపాయలు 8100 గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ తోటి కార్మికుని భార్య చనిపోవటం వలన కార్మికులంతా కలిసి సహాయం చేయడం జరిగిందని కార్మికులకు ఏ ఆపద వచ్చినా కార్మికుల తరఫున సహాయం చేయడం జరుగుతుందని తెలిపిపారు మా తోటి కార్మికుని భార్యకు ఆత్మ శాంతి చేకూర్చాలని వారికి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో లంక శ్రీకాంత్ సుమన్ ఉల్లెందుల శీను భానుచందర్ నవీన్ ముజీబ్ అశోక్ నిజాం పాల్గొన్నారు.

## ఆటో స్టార్టర్లు తొలగించి విద్యుత్ వృథా అరికట్టండి

**ఏడిఈ దురిశెట్టి మనోహర్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



డివిజన్ పరిధిలో రైతులు వ్యవసాయ పంపుసెట్లకు అమర్చిన ఆటో స్టార్టర్ లు తొలగించి, నీరు, విద్యుత్ వృధా అరికట్టాలని మెటుపల్లి విద్యుత్ శాఖ ఏడిఈ దురిశెట్టి మనోహర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా, భూగర్భ జలమట్టాలు శీఘ్రంగా పడిపోతున్నాయని, విద్యుత్ వాడకం అనూహ్యంగా పెరుగుతుంది కావున రైతులు నీటిని పంటలకు అవసరం ఉన్నంత మేరకే వాడుకోవాలని, ఏడీఈ రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే మరో రెండు వారాల్లో వరి పంట కోతదశకు చేరుకోనుందని, ఎవరైనా రైతులు ఆటో స్టార్టర్లను వినియోగించి అవసరానికి మించి నీటిని తోడడం వలన నీరు వృధాగా కాలువల్లో, వాగుల్లో పడిపోవడం వల్ల అనవసరంగా నీటితో పాటు విద్యుత్ కూడా వృధా అవుతుందని, దానివల్ల భూగర్భ జలమట్టాలు కూడా అడుగంటి పోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రక్రియతో అవసరం ఉన్న రైతులకు నీరు అందకుండా పోతుందని, వారి పంటల పట్ల కూడా సామాజిక బాధ్యత వహించాలని రైతులకు మనవి చేశారు. ఏ ఒక్కరూ కూడా ఆటో స్టార్టర్ వినియోగించవద్దని విజ్ఞప్తి చేశారు. మెట్టుపల్లి, మల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 32 వేల వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లు నడుస్తున్నాయని, వాటికి నిరంతర ఉచిత విద్యుత్తు ప్రతిరోజు 11.22 లక్షల యూనిట్లు సరఫరా జరుగుతుందని తెలిపారు. 28 సబ్ స్టేషన్ లు, 122 11కెవి ఫీడర్లు, 5 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫర్మర్ ల ద్వారా నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారులకు అందుబాటులో ఉండి కృషి చేస్తున్నారని, ఏదైనా విద్యుత్ సరఫరాలో లోపం తలెత్తితే 1912 కు కాల్ చేయాలని సూచించారు. కావున రైతు సోదరులు పంటలు పూర్తిస్థాయిలో చేతికి అందేంతవరకు అప్రమత్తంగా ఉండాలని నీటిని, విద్యుత్ ను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని సహకరించాలని, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు అందేలా చూడాలని ఏడిఈ మనోహర్ విజ్ఞప్తి చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం

**- వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల లాభదాయకంగా ఉంటుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని మూలరాంపూర్, తిమ్మాపూర్ గ్రామ రైతులతో గురువారం ఆయిల్ పాం పంట సాగు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ. ఆయిల్ పామ్ దిగుబడి, ఆయిల్ పామ్ సాగు లో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభలు గురించి రైతులకి వివరించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లు సాగర్, రవళిక, కంపెనీ ప్రతినిధి అక్షయ్, రైతులు లోక నరేందర్ రెడ్డి, రాజేశుని రవీందర్, కొమ్ముల మోహన్ రెడ్డి, ఏనుగు ముత్యం రెడ్డి, ఆకుల భోజేందర్, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెటుపల్లిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి పురస్కరించుకొని గురువారం దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమా రాజేందర్, కురుమ సంఘం అధ్యక్షులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట వీరుడని, ఆయన జీవిత చరిత్ర పాఠ్య పుస్తకంలో చేర్పించాలని, అలా అయితే పిల్లలకు తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం తెలుస్తుందని, ఆయన జీవిత చరిత్ర తెలుస్తుందని, అలాగే ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహము ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కురుమ సంగం గౌరవ అధ్యక్షులు కోట రమేష్ ,సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న, కోరే గంగాధర్, గడ్డం మల్లేష్, సంఘ కమిటీ నాయకులు కోట శ్రీనివాస్, కోట చిన్న నర్సింలు, కోట శివయ్య, కోట కుమార్, ఎర్రోళ్ల హనుమాండ్లు, గడ్డం చిన్న మల్లేష్, ఎల్లయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో పొలంలో విద్యుత్ తీగ తెగి పడి ఉండడంతో అది గమనించని రైతు ఆ తీగను తాకడం వలన దేవి చంద్రయ్య అనే రైతు విద్యుత్ షాక్ తో మరణించాడు అతని మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు



# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధరణి దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మండలాల వారీగా తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్ వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 13 మండలాల్లో మొత్తం 331 ధరణి దరఖాస్తుల తహసిల్దార్ 61 ఆర్డిఓ 16 అదనపు కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నాయని అన్నారు. జిల్లాలో మొత్తం పెండింగ్ ఉన్న 408 ధరణి దరఖాస్తులను వారం రోజుల లోపు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో అధికంగా ధరణి దరఖాస్తుల పెండింగ్ లేనందున పూర్తి స్థాయిలో డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధా భాయి, రాజేశ్వర్, అన్ని మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## సిరిసిల్ల వార్త

### శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా ట్రెడిషనల్ డే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ట్రెడిషనల్ డే గురువారం ప్రిన్సిపల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ సాంప్రదాయ సంప్రదాయబద్ధమైన దుస్తులతో అవగాహన కలుగుతుందని కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు చాలా పవిత్రమైనవి అని వాటిని మనం మన భావితరాలకు అందించాలని పాశ్చాత్య సంస్కృతులను అనుసరించకుండా మన సంస్కృతి సాంప్రదాయాలు అనుసరించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో వేగం పెంచాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో వేగం పెంచి సకాలం లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, గ్రౌండ్ అయిన ఇండ్లు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షి ంచి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1023 ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 7 వరకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మార్కింగ్ పూర్తి కావాలని, బేస్మెంట్ లెవెల్ లో పూర్తి చేసిన వారికి త్వరగా పేమెంట్ చేస్తామని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను తనకు అప్ డేట్ చేయాలని,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓ లో సహాయం తీసుకుని పనులు గ్రౌండింగ్ చేయాలని తెలిపారు.జిల్లాలో ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ ముస్తాబాద్ మండలంలోని గూడెం, కొండాపూర్, తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల,గంభీరావుపేట, సిరిసిల్ల అర్బన్ గ్రామాలలో ఖాళీగా ఉన్న 2 బిహెచ్ కే ఇండ్లు కావలసిన వారు జిల్లా వెబ్సైట్ నందు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేస్తూ ఏప్రిల్ 13 లోగా విలేజ్ పేరు చెప్పండి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఆర్.డి.ఓ. రాధభాయి, పి.డి. హౌసింగ్ శంకర్, డి.ఈ.లు ఏ.ఈ.లు, పంచాయితీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పెదలను కౌలు రైతులుగా గుర్తించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త //



కాంగ్రెస్ ప్రభుత్వాం అర్హులైన పేద ప్రజల సంక్షేమం కోసం భూమి లేని నిరుపేదలకు కౌలుదారులుగా గుర్తించి ఉపాధి హామీ పని పథకంలో 20 రోజులు పనిచేసిన వారిని అర్హులుగా గుర్తించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పర్మాల మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాములు ముఖ్యతిధిగా పాల్గొని గురువారం రోజు ఎమ్మార్వోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు

## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు



## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం వివరాలను టాబ్ లో నమోదు చేయాలని డిఆర్ఓ శేషాద్రి ఏపిఎం లకు సూచించారు. గురువారం పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో వరి ధాన్యం (191) కొనుగోలు కేంద్రాల ఏపీఓలకు రెండు రోజులు కేంద్రాల నిర్వహణ పై శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ధాన్యం క్లీనర్ ద్వారా పట్టిన ధాన్యాన్ని సంబంధిత ఏ.ఇ.ఓ సర్టిఫై చేసి ధాన్యమును సన్న రకం మరియు దొడ్డు రకం వేరు వేరుగా మాత్రమే కొనుగోలు చేయాలనీ అన్నారు. అలాట్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని, గ్రేడ్ ఏ - 2320, కామన్ గ్రేడ్ కి - 2300 మద్దతు ధర మరియు సన్న రకం వడ్ల కి రూ.500/ లు బోనస్ చెల్లించడం జరుగుతుంది తెలిపారు. కొనుగోలు కేంద్రములో ఎటువంటి సమస్యలు రాకుండా, సజావుగా జరిగే విధముగా చూసుకోవాలని, షిఫ్ట్ చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓ పి ఎం ఎస్ లో సవరించిన విధానం ఆధారంగా రైతు వారీగా నమోదు చేయాలని అన్నారు. త్రాగునీరు మరియు నీడ సౌకర్యం ఉండే విధముగా చూడాలన్నారు . ఇట్టి శిక్షణా కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్ డి.పి.యం సుధారాణి , ఎం.శ్రీనివాస్ , జిల్లా సమాఖ్య , సివిల్ సప్లయి కార్యాలయం సిబ్బంది రాజశేఖర్ సంబంధిత ఏ.పి.యంలు, సెంటర్ ఇంచార్జీలు మరియు జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.



## వెల్ది నుండి ఊటూర్ కు చేరుకున్న కాంగ్రెస్ పాదయాత్ర..

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు..

__మానకొండూర్,ప్రభాతవార్త :__

కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు కొనసాగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పాదయాత్ర గురువారం మండలంలోని వెల్ది గ్రామం నుండి ప్రారంభమై, ఊటూర్ గ్రామం వరకు రాత్రివేళ పాదయాత్ర చేరుకుంది. ముందుగా వెల్ది గ్రామంలో కి చేరుకున్న పాదయాత్ర కు కాంగ్రెస్ పార్టీ నేత గుజ్జ ప్రభాకర్ ఆధ్వర్యంలో నేతలకు ఘన స్వాగతం పలికారు. గ్రామ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల కాంగ్రెస్ నేతలు, గ్రామ నేతలతో కలిసి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెల్ది, లక్ష్మీ మ్రపూర్, వేగురుపల్లి, ఊటూరు గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి ప్రతి గ్రామంలో పలు విధుల గుండా తిరుగుతూ పాదయాత్రను కాంగ్రెస్ నేతలు కొనసాగించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలను కాంగ్రెస్ నేతలు చేతిలో పట్టుకుని ర్యాలీగా పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ లను బిజెపి నేతలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసినటువంటి గొప్ప నేత అని అలాంటి నేతపై బిజెపి నేతలు విమర్శిస్తే పుట్టగతులు ఉండయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

__జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:__

ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం జమ్మికుంట మండలంలోని నాగారం, నగురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు వీరమనేని పరుశురామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వాడవాడలా జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బిజెపి ఒంటెద్దు పోకడలతో రాజ్యాంగాన్ని అవమానిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని, భారత దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్, మహిళ నాయకురాలు భాగ్యక్క, నాయకులు దొగ్గల భాస్కర్, మ్యాకమల్ల అశోక్, వీర గోపాల్, సతీష్, బొమ్మ శ్రీను, సతీష్ రెడ్డి, సదానందం, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి కడుపు నింపడానికే సన్న బియ్యం పథకం

### -- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్

__జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:__

పేదవాడి కడుపు నింపడానికే సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు. పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు. మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బిజెపి ఎంపి లు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఒరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్య నారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్, కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేన సారయ్య, పర్లపల్లి అభిలాష్ పాల్గొన్నారు.



## పేదలకు సన్న బియ్యం అందించడం ప్రజా ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది

### -- సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

__బోయినిపల్లి, ప్రభాత వార్త:__

రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని, పేద ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ ఈ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలి అనే విషయం ఆలోచించలేదని, ఈ సన్న బియ్యం సామాన్య ప్రజలకు కూడా అందించాలి, సామాన్యులు ఆరోగ్యంగా, ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో బ్రతకాలని ఆలోచించి, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో ప్రజా ప్రభుత్వ హయాంలో ఉగాది రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం కొలువుదీరిందని, దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి సగటున 500 నుండి 1000 రూపాయల వరకు కరెంట్ బిల్లు కట్టేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం ఫ్రీ కరెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు. 500 వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది మాత్రమే అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం ఫోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమియా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయోగపడుతుంది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారుల మీద బాధ్యత పెరుగుతుందని కలెక్టర్ గుర్తు చేశారు. సన్నబియ్యంకు మార్కెట్ లో డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అక్రమ రవాణా ఎవరైనా చేస్తే వాటిని పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంత లక్ష్మి, తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల, మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆధైర్యపడకండి... ఆదుకుంటాం...

### -- బోయినిపల్లిలో షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె

### -- పరామర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

__బోయినిపల్లి, ప్రభాత వార్త:__

బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య – పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



పరామర్శించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బీరువాలో దాచుకున్న నగదు తో పాటు ఆభరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయని తమ గోడును బాధితులు ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ముదిగంటి సురేందర్ రెడ్డి, ఏనుగుల కనకయ్య, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

__జగిత్యాల టౌన్ ప్రభాత్ వార్త :__

ఏప్రిల్ మాసంలో జరగబోయే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ !! డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులను గురువారం ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్లుగా నక్క విజయ్ కుమార్. పేటా భాస్కర్ బొల్లి శేఖర్. బెజ్జంకి సతీష్. బంగారు దీపక్. లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులను. కో కన్వీనర్ లను కార్యదర్శులను కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమించి వారి జాబితాలను జిల్లా అధికారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క సతీష్ మేడిపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ధోనిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ సంక్షేమంలో పురోగతి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

జిల్లా సమీక్ష సమావేశంలో అధికారులు సమర్పించిన నివేదికలు పరిశీలించానని, ఎస్సీ ఎస్టీలకు అందాల్సిన సంక్షేమంలో కరీంనగర్ జిల్లా పురోగతి సాధించిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యలపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్సు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్ పాటించాలని అన్నారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలు భూమాత పోర్టల్ ద్వారా పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వ భూముల్లో కట్టుకున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



## అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకం

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

నేటి పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు, మెషిన్ లర్నింగ్ కు చాలా క్రేజ్ ఉందని, ఈ విషయాలను నేర్చుకునే వారికి చాలా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో విద్యార్థులు జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్ లో బంగారు, రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. ఇన్ఫర్మేటిక్స్ అంశానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, ఈ ప్రక్రియ ద్వారా విషయాలను చాలా సృజనాత్మకంగా విశ్లేషించవచ్చని, నిర్ణయాలు చాలా ఉత్తమంగా తీసుకునే వారికి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. నేడు చాలా మంది ఈ అంశాన్ని నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని, ఈ అంశం ద్వారా అనేక విప్లవాత్మక మార్పులు సమాజంలో చోటు చేసుకుంటాయని, సమాచారం ద్వారా నిర్ణయాలను త్వరతగతిన తీసుకోవడమే కాకుండా సకాలంలో అమలుపర్చవచ్చన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే కృత్రిమ మేధస్సు గురించి తెలియపర్చడమే కాకుండా దృశ్య మాలికల ద్వారా మరింత చక్కగా వర్ణిస్తు ప్రతి విద్యార్థి కూడా ఈ విషయం పట్ల ప్రత్యేక దృష్టి సాధించి ముందంజలో నిలవాలని కోరారు. ఇప్పుడు చోటు చేసుకున్నటువంటి పరిణామాలు సమాజ హితానికి దోహద పడుతుందని



చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక బోధనలతో విశ్వాసాన్ని నింపుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో విద్యార్థులకు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఇన్ఫర్మేటిక్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, రజత పతకం, ఇ. సుహాస్, 8వ తరగతి, బంగారు పతకం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చడమే కాకుండా బంగారు, రజత పతకాలను సాధించడం, రాబోయేకాలంలో నిర్మించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలుగా నిల్చిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శుభాకంక్షలను తెలియజేశారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని అందించిన చరిత్ర కాంగ్రెస్ దే మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య.

*మానకొండూర్ ప్రభాతవార్త :*

దేశ చరిత్రలోనే నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, గట్టుదుద్దనపల్లి మాజీ గ్రామ సర్పంచ్ పెంచాల రాజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని గట్టు దుద్దనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ నేతలతో కలిసి రేషన్ షాపులో ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంచాల రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పథకాన్ని అందించాలని సన్న బియ్యం పథకం అమలు చేయడంతో పేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, నాయకులు పాండ్రాల కనక రాజేశం, నీరటి మొగిలి, బాపూరావు, బిరం మల్లేశం, జీ.శ్రీనివాస్, కనకం కొమురయ్య, సమ్మయ్య, పాండ్రాల శ్రీనివాస్, లక్ష్మయ్య, నరెడ్ల శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## కళాకారులకు డప్పులు పంపిణీ.

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలోని డప్పు కళాకారులకు ఊటూరు మాజీ ఎంపీటీసీ గోపి మమతా శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కళాకారులకు డప్పులను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో తోడ్పడుతుందని, భవిష్యత్తులో మరెన్ని అభివృద్ధి పథకాలు, దళితుల కోసం మరెన్నో ప్రయోజనాలను చేపడుతాయానని తెలిపారు. డప్పు కళాకారుల కోసం తమ వంతుగా సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామస్థాయి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సుందరగిరి లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండల ఇంచార్జి గడ్డం విలాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. చిగురు మామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి సుందరగిరి గ్రామంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని అన్ని వాడలలో పాదయాత్ర చేసి రాజ్యాంగ స్థూపం వద్ద ప్రతిజ్ఞ చేసిన అనంతరం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలాగే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తా అనే అంశంపై బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ కొరకై సామాన్య హక్కుల కోసం వారి విలువలను కాపాడేందుకు చేసే ఉద్యమమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ శాసనసభ్యులు బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గార్ల ఆదేశం మేరకు ఈ ప్రాంతంలో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తన విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యావరణలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ దేశానికి రక్ష భారత రాజ్యాంగమే అని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్, నాయకులు పూల లచ్చిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబుద్దీన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు అందె పరుశురాములు, మండల గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణు, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, బొమ్మనపల్లి గ్రామ ముఖ్య నాయకులు మాచమల్ల కిషోర్, మిట్టపల్లి ఆదర్శ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భారతీదేవి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, ఠాగూర్ దిలీప్ సింగ్, మడమడకల రాజిరెడ్డి, బోయిని వంశీకృష్ణ, మాజీ సర్పంచులు వంగర మల్లేశం, శ్రీ మూర్తి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వంగ కనకయ్య, పూదరి వేణు, వంటకాల సంపత్ రెడ్డి, కానవేణి శివ కుమార్, వడియాల సుధాకర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.





## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న జమ్మికుంట

# మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగాన్ని దైవంగా భావించి, తన వృత్తి నిబద్ధదతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, నిబద్ధదతతో పనిచేస్తే అవార్డులు, రివార్డులు, ప్రశంస పత్రాలు, ప్రజల మన్నలను పొందుతారన్న అంశానికి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఒక నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నూటికి నూరు శాతం ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార వాణిజ్య సంస్థలు, నివాసాల టాక్స్‌లను అన్ని తన సిబ్బంది సహకారం, ప్రజల చేయుతతో నూటికి నూరు శాతం వసూళ్లు చేసి, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్న మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌ను గురువారం హైద్రాబాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టి. కె. శ్రీదేవి చేతుల మీదుగా మెమెంటోను, ప్రశంస పత్రాన్ని కమీషనర్ అయాజ్ అందుకున్నారు. ఈ సమావేశంలో సిడిఎంఏ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ కమీషనర్, ఆయన సిబ్బంది ఆస్థిపన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలవడం పట్ల సిడిఎంఏ ప్రశంసించారు. మహ్మద్ అయాజ్ కరీంనగర్ పాత జిల్లా పరిధిలో మున్సిపల్ కమీషనర్‌గా గతంలో సిరిసిల్ల, కోరుట్లలో పనిచేసినప్పుడు అత్యంత ప్రతిభ కనబర్చి అప్పుడు రాష్ట్రస్థాయిలో అవార్డు పొందారని, ఆయనను అభినందించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎక్కడ పనిచేసిన తన సిబ్బంది సహకారంతో ప్రజల సహకారంతో అటు అభివృద్ధిలోను, ఇటు పన్నుల వసూళ్లలోను ముందు వరుసలో నిలవడం కమీషనర్ అయాజ్‌కు పట్టుదలకు నిలువెత్తు దర్పణం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని తన సిబ్బంది, మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నేతలు, వ్యాపార వాణిజ్యవర్గాలు, సంపూర్ణంగా సహకారం అందించడం వల్లనే ఈ ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని, ఈ విజయం జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజల విజయమని, అన్ని వర్గాల ప్రజలకు కమీషనర్ మహ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అప్పయ్య

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న వంగపల్లి, మర్రిపల్లిగూడెం ఉప కేంద్రాలను సందర్శించారు. బాలింత సేవలు, వయోవృద్ధుల సేవలు, ఉప కేంద్రంలో అందుతున్నటువంటి సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అతని సందర్శనలో నవజాత



శిశువులు, వారి తల్లుల ఆరోగ్య స్థితి గురించి అప్పయ్య విచారించారు. డెలివరీ తర్వాత ఒక సంవత్సరం వరకు తల్లులకు తదుపరి సేవలను అందించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ వంగపల్లి వద్ద కొత్తగా నిర్మించిన ఉపకేంద్రం భవనాన్ని కూడా పరిశీలించారు. సబ్ సెంటర్లలో అందించిన సేవలను సమీక్షించి పిల్లల కోసం టీకా కార్యక్రమాలు, వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం ఉప్పల్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, అలాగే పిల్లలకు టీకా కార్యక్రమాలతో సహా అందించిన సేవలను ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి వెంట డాక్టర్ ఎస్. నాగరాజు, మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్లు వెంకట రమణారెడ్డి, థామస్, అమృత హెల్త్ అసిస్టెంట్లు రాము, బాబు, సిస్టర్లు సరోజ, ప్రేమలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిలికి.. చిలికి.. గాలివానగా మారిన.. చిలకవాగు భూ ఆక్రమణలు..

## రంగంలోకి దిగిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం..

## నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజల డిమాండ్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

నిలువ నీడలేని అభాగ్యులు, పేదరికంలో అదోలోకంలో ఉన్న వారు ఎక్కడైన సర్కారు భూమిలో గుడిసె వేసుకుంటేనే.. పీకి పడేసే ప్రభుత్వ యంత్రాంగం హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ సర్కారు భూమి కనిపిస్తే.. అక్కడ ఆర్టీసీ బస్‌లో ఖర్చీఫ్ వేసిన మాదిరిగా ఆక్రమించుకుంటూ, అడ్డదారిలో నిర్మాణాలు చేపట్టి, సంవత్సరం నిండకుండానే లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు గడిస్తున్న భూ అక్రమణలదారులపై హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ రహదారిని ఆనుకుని ఉన్న చిలక వాగు పరిసర భూములను కొందరు భూ అక్రమణదారులు రాజకీయ నేతల సహకారంతో అధికారుల అక్రమ అడ్డదారులలో నిర్మాణాలు జరుగుతున్న పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో, పటిష్టమైన ఇండ్ల నిర్మాణమే జరిగిపోయింది. ఈ నిర్మాణాలపై వాగు పెద్దమొరి ఇరువైపుల భూమిని సర్వే చేయాలని ఆక్రమించుకున్న భూములను సర్కారు స్వాధీనం చేసుకోవాలని ముదిరాజ్ మహాసభ కొద్ది రోజుల క్రితం జిల్లా అధికార యంత్రాగానికి విజ్ఞప్తి చేసింది. ఈ సంఘటనలు పత్రికలలో, టీవిలలో, సామాజిక మాద్యమాలలో బహిర్గతం కావడంతో స్పందించిన జిల్లా రెవెన్యూ యంత్రాంగం చిలకవాగు భూ అక్రమణలపై గురువారం ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య, జిల్లా సర్వే అధికారులు డిఐ ఎండి ఫయాక్ అలీ, మండల సర్వేయర్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేఖర్, కార్యదర్శి రామ్‌కీ, ఇరిగేషన్ అధికారులు సాయికిరణ్ పలువురు పట్టణ వాసులు అక్రమ నిర్మాణాలను అధికారులకు చూపించి, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కబ్జాకు గురైన ప్రాంతాలను సర్వే చేయించడంతో చిలక వాగు కథ పట్టణంలో చిలికి చిలికి గాలివానగా మారింది. భూ కబ్జాదారులు వాగుకు ఇరువైపుల స్థలాలను అక్రమించి, మరికొన్ని చోట్ల మట్టితో పూడ్చి పర్మినెంట్ కట్టడాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చిలక వాగు ప్రభుత్వ భూ అక్రమణ గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పట్టణంలో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు ఉన్న వారు కన్నెత్తైన చూడకపోవడంతో, మున్సిపాలిటీ, రెవెన్యూ యంత్రాంగం పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు చోట్ల అక్రమించుకుని కట్టుకున్న నిర్మాణాలకు వక్రమార్గంలో ఇంటి నెంబర్‌లు పొంది, కరెంట్ కనెక్షన్‌లు పొంది, అమ్ముకున్నారన్న ఆరోపణలు పట్టణంలో దుమారమే రేపుతుంది. హుజురాబాద్ పట్టణంలో పలు సామాజిక వర్గాల ప్రజలు నిలువ నీడలేక ఇప్పటికి చెట్ల నీడన, పుట్టల నీడన, సర్కారు కూలిపోయిన భవనాల నీడన, రేకుల షెడ్లలో, పూరిగుడిసెల్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. అలాంటి వారికి అందకుండా భూ కబ్జా మాఫీయాలు హుజురాబాద్ పట్టణంలో రాజ్యమేలుతున్నాయని, ముదిరాజ్ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమించుకున్న కోట్ల రూపాయల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కాపాడాలని, అక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొలిపాక సమ్మయ్య జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ చిలక వాగు భూ అక్రమణలతో పాటు పట్టణంలో ప్రభుత్వ శిఖం భూములను పట్ట భూములలో కలుపుకుని, కొట్లరూపాయలు కుల్లగొడుతున్న భూ బకాసురులపై జిల్లా అధికార యంత్రాంగం నిజానిర్ధారన జరపాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో సాయుధపోరాట, సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను గడగడలాడించిన వీరుడు, భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం నేలకొరిగిన తొలితరం యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కురమ సంఘ నాయకులు దయ్యాల రాజశేఖర్, దయ్యాల రాజమల్లు, పంచాయతి కార్యదర్శి సుమలత, మాజీ పిటిసి ఉయ్యాల శ్రీనివాస్, తాజా, మాజీ సర్పంచ్ చిందం రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, చేపూరి కనకయ్య, గుడి రవీందర్ రెడ్డి, బుర్ర రాజు, రాజేష్, కేశవరెడ్డి, అహ్మద్ హుస్సేన్, మహ్మద్, హుస్సేన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**-- విలాసాగర్ లో....**

శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం విలాసాగర్ ఆధ్వర్యంలో తొలితరం యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఘనంగా నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు సంఘం అధ్యక్షులు ఒల్లెం కొమురయ్య, దయ్యాల కొమురయ్య, ఏనుగుల ప్రశాంత్ కుమార్, శాలివాహన సంఘం నాయకులు, మొగిలిపాలెం రాజేశం, తెరాస నాయకులు వెంగల్ రావు, మాజీ వార్డు సభ్యులు గంగాధర కనకయ్య, గౌడ సంఘం నాయకులు పబ్బ నరేష్, రజక సంఘం నాయకులు పైండ్ల వేణు, పైండ్ల రవి, ఒగ్గు కళాకారులు పోతే మల్లేశం, పోలే శేఖర్, వొల్లెం మొగ్గయ్య, మిరుపాల లచ్చయ్య, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు మిరుపాల ఐలయ్య, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ని పట్టణములో ని స్థానిక పాత జెండా రేషన్ షాప్ వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ అధ్వార్యములో ఏర్పాటు చేసిన పంపిణీ ని ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట ఇచ్చిన ప్రకారం సన్న బియ్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి రేషన్ షాపులలో అందిస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు తప్పకుండా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్ ,వేగోళం అబ్బయ్య, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు

# నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్టీపీసీపై చర్యలు తీసుకోండి

కేంద్ర విద్యుత్ శాఖ మంత్రికి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ లేఖ

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతులు తీసుకోకుండా పలు నిర్మాణాలు చేపట్టి నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న ఎన్టీపీసీ సంస్థపై చర్యలు తీసుకోవాలని, ఆ సంస్థకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ను కోరారు. అనుమతి లేకుండా ఎన్టీపీసీ టౌన్ షిప్ లోని ఆరు ప్రాంతాలలో చేపట్టిన నిర్మాణాలపై రామగుండం కార్పొరేషన్ రూ.99.28 కోట్ల భారీ ఫెనాల్టీ విధించిన విషయాన్ని లేఖ ద్వారా గురువారం కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్ళారు. మున్సిపల్ నిబంధనలను ఎన్టీపీసీ సంస్థ ఉల్లంఘించడం ఆక్షేపనీయమని, వాటిని గౌరవించకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని ఎంపీ పేర్కొన్నారు. ఎన్టీపీసీ సంస్థ చట్టబద్ధమైన విధానాలను, స్థానిక నిబంధనలను పాటిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనేది గుర్తించాలని సూచించారు. భవిష్యత్ లో అక్రమ నిర్మాణాలను మళ్ళీ చేపట్టకుండా ఎన్టీపీసీ సంస్థ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలకు భారీ ఫెనాల్టీ అంశాన్ని అత్యంత బాధ్యతాయుతంగా తీసుకుని తగిన పరిష్కార చర్యలను చేపట్టాలని, రామగుండం ప్రాంత అభివృద్ధికి సహకారాన్ని అందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణసూచించారు.


# ములుగులో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

ములుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని సంక్షేమ భవనము వెనుకబడిన తరగతుల శాఖ అధ్వార్యంలో " శ్రీ దొడ్డి కొమరయ్య " జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా గౌరవనీయులు ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చిట్టిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం,భుక్తికోసం ,విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరాత్వమే ప్రధాన కారణం అని తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఇంకను ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన వారు నరిగె రాజ్ కుమార్ ములుగు జిల్లా కురుమ సంఘ అద్యక్షుడు, యార మల్లయ్య ములుగు జిల్లా కురుమ సంఘ ఉప అద్యక్షుడు, కోరే రాజబాబు గ్రామ అద్యక్షుడు మరియు జిల్లా షెడుల్డ్ కులాల అభివృద్ధి అధికారి లక్షణ్ నాయక్ మరియు బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత,మానస , రేణుక, సాడలు, ప్రతాప్, కుమారస్వామి, నాలుగవ తరగతుల ఉద్యోగులు , విలేకరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం రోజున దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు కురుమ సంఘం యూత్ జిల్లా ఇన్చార్జి జంగం సతీష్ వారి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి కురుమ సంఘం అధ్యక్షులు జంగం రాజమల్లు, సింగిల్ విండో డైరెక్టర్ బైర్ రాజమల్లు,తొంటి తిరుపతి,బైర తిరుపతి,బైర సతీష్,భూమల ఐలయ్య,బీర్ల వీరస్వామి,ఓరుగళ్ళ కొమురయ్య,కత్తెర్ల కొమురయ్య, జంగిలి మల్లయ్య,కురుమ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఐఒసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్ బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ఇన్ఫుశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## సన్నవడ్లకు బోనస్

రేషన్ షాపుల్లో సన్న బియ్యం

దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ తీర్చుతాం

ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సన్న వడ్లకు బోనస్ రేషన్ షాపుల్లో సన్న బియ్యం దేశంలో చారిత్రాత్మకమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామనారావు అన్నారు. మండలంలోని గర్రెపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని శాస్త్రి నగర్ లో గురువారం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2 కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, నేడు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని ఎమ్మెల్యే అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. శాస్త్రి నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు . స్థానిక ప్రజల కోరిక మేరకు వారి కాలనీకి వెళ్లేందుకు ఉన్న రహదారి అసౌకర్యాన్ని తొలగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, జానీ, వెంకటేశం, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

ఓదెల ప్రభాతవార్త:



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అడవి భూములను ఆస్తులను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గవర్నమెంట్ అక్రమంగా కొల్లాగొడుతూన్న నేపథ్యంలో యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్నటువంటి పోరాటానికి మద్దత్తు తెలుపడానికి వెళ్తున్న ఓదెల మండల బీజేవైఎం నాయకులను పోత్కపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా దాత రాకేష్, బోడకుంట హరీష్ లను అరెస్టు చేసామని ఎస్సై రమేష్ తెలిపారు.

## మామిడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

చింతచొప్పదండి ప్రభాతవార్త,

మామిడి రైతులు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన అధికారి రోహిత్ చింతల అన్నారు ఈ మేరకు చొప్పదండి డివిజన్లోని పలు మామిడి తోటలను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడి రైతుల పలు ప్రశ్నలకు సమాధానాలు తెలిపారుప్రశ్న : ఈ వేసవిలో మామిడి పంటలో పూత , పిందలు రాలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపండి ఉద్యాన అధికారి జ: వాతావరణం లో జరిగే అసాధారణ మార్పులె దీనికి ప్రధాన కారణం .ఈ వాతావరణాన్ని స్థిరీకరించుకోవడానికి మామిడి రైతులు ఉదయం సాయంత్ర కాలం లో రెండు గంటల చొప్పున నీరు కట్టాల్సిన అవసరం ఉన్నది అప్పుడే తేమ శాతం ఎల్లప్పుడూ ఉండి మామిడి తోటలో వాతావరణం స్థిరీకరణ జరుగుతుంది. పిందలు రాలడం గణనీయంగా చాలా వరకు తగ్గిపోతుంది.దీనికి తోడు 10 లీటర్ల నీటికి 10 గ్రాముల జింకు సల్ఫేట్ + 10 గ్రాముల బొరన్ + 100 గ్రాముల పొటాషియం నైట్రేట్ + 2 మి.లి ప్లానోఫిక్స్ పిచికారి చెయ్యడం వలన కాయ పరిమాణం పెరిగి మంచి నాణ్యత తో ఉంటుంది ......ప్రశ్న: కాయ దశలో ఉన్న మామిడి లో వొచ్చే ప్రధాన చీడపీడల గురించి చెప్పండి ...?ఉద్యాన అధికారి : జ: కాయ దశలో ఉన్న మామిడి తోటలో ప్రధానంగా నల్లి మరియు పండు ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటుంది .నల్లి ఉధృతుని నివారించడానికి లీటరు నీటికి 2 మి.లి ఫిప్రోనిల్ లేదా 2 మి.లి మిథైల్ డెమటాన్ కలిపి పిచికారి చేయాలి.పండు ఈగ ఉధృతుని నివారించడానికి మలాతియాన్ లీటరు నీటికి 2 మి.లి కలిపి పిచికారి చేయాలి, లింగాకర్శక బుట్టలు వాడటం వలన మగ ఈగలను కట్టడి చేయవచ్చును అదేవిధంగా లీటరు నీటికి మలాతియాన్ 2 మి.లి బెల్లం కలిపిన ఎర బుట్టలను తోటలో అక్కడక్కడ పెట్టుకొని సమర్ధవంతంగా నివారించవచ్చును .



## చొప్పదండి వార్త



## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిఆర్నకొండ గ్రామానికి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రావడంతో ఆర్నకొండకు చెందిన పలువురు దళిత సంఘాల నాయకులు ఆయనకు వినతి పత్రం అందజేశారు ఈ మేరకుఆర్నాకొండ మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాల కమిటీ ఆర్నకొండ గ్రామంలో గల మహత్మ జ్యోతిబాపులే విగ్రహానికి మెట్ల ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహం చుట్టూ గద్దె నిర్మాణం ఏర్పాటు, బుద్ధ విగ్రహం ఏర్పాటు గురించి వినతి పత్రం ఇచ్చారు.దానికి ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే పనులు పూర్తి చేస్తా హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి వర్ధంతుల కమిటీ సభ్యులు పిట్టల ఉదయ్ కిరణ్, దికొండ లక్ష్ మణ్ పిట్ట మనోహర్ మోదుంపల్లి అజిత్, ఉదయ్, సిహెచ్ మహేష్తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యానికి లబ్ధిదారుల బారులు

### అన్ని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులు తాకిడి నాడు బియ్యం తీసుకెళ్ళమని లబ్ధిదారులకు డీలర్ల ఫోన్ సన్నబియ్యంతో లబ్ధిదారుల హర్షం నిత్యవసర వస్తువులు కూడా పంపిణీ చేయాలంటున్న లబ్ధిదారు

చొప్పదండి ప్రభాత వార్త,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్న సన్న బియ్యమును తీసుకునేందుకు లబ్ధిదారులు ప్రతి రేషన్ దుకాణంలో బారులు తీరుతున్నారు షాపు తీయకముందే లబ్ధిదారులు షాపుకు చేరుకొని వరుసగా లైన్లో నిల్చొని ఉంటున్నారు గతంలో ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు 15 రోజులు బియ్యాన్ని పంపిణీ చేసిన గాని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో బియ్యాన్ని తీసుకొని పోయేవారు కాదు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సన్నబియాన్ని పంపిణీ చేయాలని సంకల్పంతో ఉగాది నుండి అధికారికంగా సన్నబియాన్ని పంపిణీ చేయడంతో అర్హులైన లబ్ధిదారులు పౌరసరఫరాల శాఖ షాపుల వద్ద బారులు తీరుతున్నారు గతంలో రేషన్ డీలర్లు లబ్ధిదారులకు ఫోన్లు చేసుకుంటూ బియ్యాన్ని తీసుకొని పోవాలని కోరేవారు నేడు లబ్ధిదారులే తొందరగా వచ్చి సన్నబియ్యాన్ని తీసుకొని పోతున్నారు మరో ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో బియ్యం పంపిణీ అయ్యే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి గతంలో మాత్రం దొడ్డిబియాల్ని అందించినప్పుడు 15 రోజులకు పైగా గడిచిన గాని బియ్యాన్ని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో తీసుకోలేదు తీసుకున్న లబ్ధిదారులు కూడా ఈ దొడ్డు బియ్యాన్ని పక్కదారి పట్టించేవారు తక్కువ ధరకు అమ్ముకొని మరిన్ని డబ్బులు దానికి జమ చేసుకొని సన్నబియాన్ని కొనుగోలు చేసుకునేవారు మరికొద్దిమంది బియ్యం పిండి ఉప్మా లాంటివి పట్టించుకోని వాళ్ల కొందరు కోళ్లకు దానగా వాడుకునే వాళ్ళు కానీ నేడు నిరుపేదలు సన్నబియ్యం పంపిణీ చేయడంతో పూర్తిస్థాయిలో వంట చేసుకొని తింటున్నామని లబ్ధిదారులు చాలామంది పేర్కొంటున్నారు అలాగే నిత్యవసర వస్తువులను కూడా చౌక ధరల దుకాణం ద్వారా పంపిణీ చేస్తే నిరుపేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియాన్ని అందిస్తున్నందుకు లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర ప్రభాతవార్త



గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ అనే యువరైతు రెండు రోజుల క్రితం కరెంటు షాక్ తో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగాదొడ్డి కొమురయ్య 98 జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దోడ్డి కొమరయ్య 98 జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడిచి ఆయనఆశయాలు నెరవేర్చాలని కోరారు. అలాగే ఈ వేదిక ద్వారా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పుస్తకాల్లో లిఖించి భావితరాలకు తెలియజేసే అవసరం ఎంతైనా ఉంది అన్నారుహైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు నీట్టు మునేష్, గుంటి రాజశేఖర్, గుంటి బీరయ్య, కాచు మల్లయ్య, బండారి అనిల్, జిట్ట నాగార్జున బండారి సతీష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్ కు ప్రశంసా పత్రం

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు ను హైదరాబాదులో మున్సిపల్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ మేరకు హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో చొప్పదండి కమిషనర్ను ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 84.10 శాతం పన్నులు వసూలు చేయడంతో రాష్ట్రస్థాయి అధికారులు అభినందించారు ఈ సందర్భంగా ప్రశంస పత్రం గ్రహీత మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ పన్నులు వసూలుకు సహకరించిన కార్యాలయ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ సుధాకర్ జూనియర్ సహాయకులు వార్డు ఆఫీసర్లు బిల్లు కలెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్లు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని అన్నారు

## ప్రభాత వార్తకు స్పందన

### మట్టి టిప్పర్లు పట్టుకున్న రెవెన్యూ అధికారులు

**ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :** అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లను గురువారం ఇబ్రహీంపట్నం రెవెన్యూ అధికారులు పట్టుకున్నట్లు తాహసిల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈనెల 2న వార్త దినపత్రికలో "మండలంలో మట్టి మాఫియా" అనే కథనం ప్రచురితం కావడంతో



స్పందించిన రెవెన్యూ అధికారులు మూల రాంపూర్, ఎర్దండి గ్రామాల్లో ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## అర్హులైన యువతను ఎంపిక చేయాలని ఎంపిడిఓకు వినతిపత్రం

వీర్నపల్లి ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేద యువతను అభివృద్ధి పదం వైపు నడిపించడానికి రాష్ట్రంలో చేపట్టిన రాజీవ్ యువ వికసం పథకానికి అర్హులైన పేద యువతను గుర్తించి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలనీ ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మండల బిసి సంఘం అధ్యక్షులు పర్కాల మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మండల ఎంపిడీఓ వాజీద్ కు వినతిపత్రం అందజేశారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో సిసి రోడ్డు పనులకు గురువారము భూమి పూజ నిర్వహించారు. గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరై, అందులో రూ. 20 లక్షల సిసి రోడ్డు పనులు పూర్తికాగా, మిగిలిన మరో 20 లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో అనుముల రాజేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, ఫాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి లతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

### మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ అన్నారు. గురువారము గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో తహసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి సన్నబియ్య పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదకు సన్నబియ్యము అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వము అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన వెన్ను రాజేందర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 23 వేల చెక్కును అందజేశారు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు అంజా గౌడ్, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి నాయకులు అంజిరెడ్డి రేషన్ షాప్ డీలర్ అనిత లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జగిత్యాల క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల క్లబ్ 2025-2026సం. నకు నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందిన నూతన కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేపట్టారు. జగిత్యాల క్లబ్ కార్యదర్శి గా ముస్కు రాంగోపాల్ రెడ్డి సహాయకార్యదర్శి గా యస్.వి.ఆర్ హేమెందర్ రెడ్డి కోశాధికారి గా అనుమల్ల వెంకటరమణ క్రీడలకార్యదర్శి గా .పి అమిత్ కుమార్ కార్యవర్గ సభ్యులు గా బూస ఉమాపతి, కూసరి అనిల్ కుమార్, గడ్డం నారాయణ రెడ్డి, ఎడమల శ్రీనివాస్ రెడ్డి,. అనుమల్ల సంజయ్ స్మార్ట్, తిరుపురం సాయికృష్ణ మరియు వుప్పు అంజిబాబు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## సూర్యా గ్లోబల్ స్కూల్‌లో ప్రతిభ వేదిక

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్యా గ్లోబల్ పాఠశాలలో విద్యాధికారి రామ్ చేతుల మీదుగా ప్రారంభమైన ప్రతిభ వేదిక విద్యార్థులు నైపుణ్యం, మేధాశక్తి, సృజనాత్మకత, కళాత్మక ప్రతిభ మరియు సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించారు పిల్లల్లో ప్రతిభను వెలికి తీసే ఒక అద్భుతమైన వేదికగా నిలిచింది. .ఈ కార్యక్రమంలో పిల్లలు పోలీసు, డాక్టర్, ఉపాధ్యాయుడు, సైనికుడు, న్యాయమూర్తి, ఇంజనీర్, ఆర్మీ స్పేస్ సెంటర్, రైతు, టైలర్, పోస్ట్ ఆఫీస్ , బ్యాంక్ వంటి వృత్తులకు అనుగుణంగా ముస్తాబై వేష ధారణతో ఆకట్టుకున్నారు. విద్యాధికారి రామ్ పిల్లల ప్రతిభ చూసి మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రదర్శనలు ఇవ్వడం వల్ల పిల్లలకు స్ఫూర్తిని నింపవచ్చుఅన్నారుజిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు దేశంలోని అన్ని రాష్ట్రాల వేషధారణతో ఆ రాష్ట్రాల ప్రాముఖ్యతను సవివరంగా వివరించడం చాలా అద్భుతం అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ లోని వంటకాలు అభిరుచులను తెలియజేస్తూ 700 మంది చిన్నారులు ప్రదర్శించిన ఇవ్వడం చాలా గొప్పనైన విషయం అన్నారు. చిన్నారులు కాలిగ్రఫీ హ్యాండ్ రైటింగ్ , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తో ఆవుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, డైరెక్టర్స్ మంజుల రమాదేవి, హరిచరణ్ రావు, రజితరావు, సుమన్ రావు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూల్యాంకన భత్యాలు వెంటనే అందేలా చర్యలు తీసుకుంటాం

### - అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలో పదవ తరగతి మూల్యాంకానానికి సంబంధించిన రెండు సంవత్స రాల గౌరవభత్యాలను (2022-23, 2023-24) వెంటనే అందేలా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.. గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉపాధ్యాయులకు పదవ తరగతి మూల్యాంకన భత్యాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది..జిల్లాలో పదవ తరగతి మూల్యాంకన భత్యాలు గత రెండేళ్లుగా అందలేదని ఉపాధ్యాయులు మూల్యాంకన విధులకు హాజరు కావడానికి సుముఖంగా లేరని జిల్లా విద్యాధికారి కె . రాము గారు మరియు అదనపు కలెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న ఇట్టి బత్యాలను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాల్లోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని అదరపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. ఈ మేరకు సంబంధిత రాష్ట్ర అధికారులతో మాట్లాడారు.. ఒకటి రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయిస్తామన్నారు.. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేటు అధ్యక్షులు అయిల్నేని నరేందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

## పేద ప్రజల కోసమే సన్న బియ్యం పంపిణీ

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం

చందుర్తి ఏప్రిల్ 3 ప్రభాత వార్త:



పేద ప్రజల ఆకలి తీర్చడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు, చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సన్న బియ్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ప్రజలంతా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అంచ రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ దేవయ్య, మాజీ సర్పంచ్ కట్కూరి చంద్రయ్య నాయకులు చిన్న రాంరెడ్డి, బొజ్జ రాములు, నందెల్ల భూమరాజు, నందిల్ల నాగరాజు, కోళ్ల రాజు, గంగారాం, గణేష్ అనిల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణపై కళా ప్రదర్శన

చందుర్తి ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మత్తు పదార్థాల నివారణ, గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు ఆధ్వర్యంలో కళా ప్రదర్శన ఇచ్చారు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై కళా ప్రదర్శనలు ఇచ్చారు, ఎండ తీవ్రత, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రదర్శన ఇచ్చారు, గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ సిబ్బందికి తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు, సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు,స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, యువత గంజాయికి డ్రగ్స్ కు బానిస కావద్దని పిలుపునిచ్చారు, మత్తు పదార్థ వల్ల కలిగే అనర్థాల గురించి ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య, పుదూరు సంజీవ్, ద్యూన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, శిరీష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

చందుర్తి మండలం తిమ్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని చందుర్తి సెస్ ఏఈ మహేష్ తెలిపారు, సబ్ స్టేషన్ పరిధిలో ఫీడర్ వర్క్ లో భాగంగా తిమ్మాపూర్, రామన్నపేట ఆశిరెడ్డిపల్లె గ్రామాల్లో ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

# జాతరకు ముస్తాబైన కొల్వాయి శ్రీ సీతారామస్వామి దేవాలయం..

## 6 వ తేది నుంచి రాములవారి బ్రహ్మోత్సవాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో కొల్వాయి గ్రామం లో స్వయంభుగా నేలవైన శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రం లో రాములోరి బ్రహ్మోత్సవాలు ఈనెల 6వ తేదీ ఆదివారం నుంచి 10 వ తేదీ గురువారం వరకు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ పేర్కొన్నారు. జాతర ఏర్పాట్లలో భాగంగా ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి స్వామివారి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 6 వ తేదీన స్వామివారి కల్యాణోత్సవం, 7 వ తేదీన ద్వారాతోరణా పూజ, మూలమూర్తిహవనం, సుందరకాండ హవనం, బలిహరణం, 8వ తేదీన ద్వారాతోరణ పూజ, నిత్యహవనము, బలిహరణం, శతఘటాభిషేకం, 9వ తేదీన సంక్షేపరామాయణ హావనము, జాతర బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టం 10 తేదీన మహా పూర్ణాహుతి, సాయంత్రం రథోత్సవం కార్యక్రమం ,11వ తేదీన స్వామివారి వనభోజనం స్వామి వారి గ్రామ ఊరేగింపు పల్లకి సేవ ఉంటాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు చుట్టుప్రక్కల మండలాలు గ్రామాలు నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారని జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రతి 20 నిమిషాలకు జగిత్యాల నుండి బస్సు సౌకర్యం కలదు.జన్నారం, కడెం నుండి వచ్చే భక్తులకు కూడా బస్సు సౌకర్యం కలదనీ తెలిపారు. జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సాయంత్రం ప్రతిరోజు అన్న ప్రసాద కార్యక్రమం కలదని ఆలయ కమిటీ తెలిపారు. కావున చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలను పొందగలరని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తకల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి లచయ్య గౌడ్ (54) ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు సహాయం చేసిన జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా చంద్రశేఖర్ గౌడ్ రాజ్ కుమార్ గౌడ్ సాయి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ వారి వెంట తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ రెమ్యూనరేషన్ త్వరగా చెల్లించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇంటర్మీడియట్ స్పాట్ రెమ్యూనరేషన్ చెల్లింపులో గతంలో మాదిరిగా జాప్యం చేయవద్దని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో గురువారం ఇంటర్ బోర్డు పరిశీలకుడు వేంకటేశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. జగిత్యాల క్యాంపు లో జరుగుతున్న మూల్యాంకనాన్ని పరిశీలించేదుకు వచ్చిన వెంకటేశ్వర రావు దృష్టికి జూనియర్ లెక్చరర్లు తమ సమస్యల ను తీసుకెళ్లారు. 2023, 2024 సంవత్సరాలలో వార్షికపరీక్షల విధుల్లో పాల్గొన్న పలువురు అధ్యాపకులకు రెమ్యూనరేషన్ ఇంకా చెల్లించలేదని అబ్జర్వర్ కు తెలిపారు. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ఎగ్జామినర్ లు రోజుకు 30 జవాబుపత్రాలను మూల్యాంకనం చేయవలసి ఉండగా..కొన్నికేంద్రాలలో అదనంగా 10 పేపర్లు మూల్యాంకనం చేపిస్తున్నారని దీనివల్ల విద్యార్థులకు అన్యాయం జరగడంతో పాటు, అధ్యాపకులకు జరిమానాలు వచ్చే ప్రమాదమున్నదని పరిశీలకునికి వివరించారు. కార్యక్రమంలో టీజీజీఎల్ఏ 475 జిల్లాఅధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, సంఘ నాయకులు సిహెచ్. జయపాల్ రెడ్డి, జి.ప్రసాద్ , కే. శ్రీనివాస్ , బి. శ్రీహరి, కె. సంతోష్, డి. శ్రీకాంత్ , వై. శ్రీనివాస్ , బి.భాస్కర్, డి.ప్రశాంత్, ఎం.డి.నవాబ్, వంశీకృష్ణ, రామయ్య, మహిళా నాయకులు జి.రచన, ఎస్.సునీత, ఎన్ . జానకి, వి.మాధవి, ఎం.శ్రీలత, జె. మాధవి, బి.దేవస్వరూప పాల్గొన్నారు.

## పురుగు మందు త్రాగి యువకుడు మృతి

...ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం,ప్రభాత వార్త:

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని చిరుతపల్లి గ్రామం లో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం చిరుతపల్లి గ్రామం లో చేలే మధు తండ్రి రమణయ్య, వయసు (31)కులం కోయ, వృత్తి కూలి,అనే యువకుడు నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడు.తన తండ్రి చిన్న తనంలో నే మరణించాడు. కుటుంబ సభ్యులు ఎవరు చెప్పిన మాట వినే వాడు కాదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం తాగిన మైకం లో పురుగు మందు తాగి భద్రాచలం ఏరియాలో ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు.తల్లి కూలి పనికి వెళ్లిన సమయం లో10:30 గంటలకు మద్యం మత్తులో గుర్తు తెలియనిపురుగు మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులలో ఒకరైన తన బావ కోర్స సందీప్, వెంటనే 108 ద్వారా మండల కేంద్రం లోని ప్రభుత్వ దవాఖాన కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ములుగు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుంటే శాంతి నగర్ గ్రామం దాటాక పల్స్ రేటు పడి పోవడంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ డాక్టర్ మృతుడు మార్గం మధ్యలో ప్రాణం పోయినట్లు నిర్ధారించారు.మృతుని తల్లి చేలే సుగుణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.చేలే మధు కి తల్లి,అన్నయ్య,తమ్ముడు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో అఖండ సాయి నామ సప్తాహం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:





జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో శ్రీరామనవమి పురస్కరించుకొని నిర్వాహకులు ఎనిమిది రోజులపాటు అఖండ సాయి నామ సప్తాహం ఏర్పాటు చేశారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు.31032025 సోమవారం నుండి0704 2025 సోమవారం వరకు ఈ అఖండ సాయి నామ సప్తాహం జరుగుతుందని, పగలు స్త్రీలు, రాత్రి పురుషులు, ఈ అఖండ సాయి నామ భజన చేస్తారని, ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న భక్తులందరికీ నిర్వాహకులు టీ, అల్పాహారం, భోజనం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వారం రోజులపాటు నిర్వి రామంగా ఈ సాయి నామ భజన చేయడం వల్ల అనేక శుభాలు, కలుగుతాయని, ఆచార్యులవారు చెప్పున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, తవుటు రవిచంద్ర, యాదగిరి మారుతీరావు, రామకిషన్ రావు, కదలి రామకృష్ణ, కంచి కిషన్, సిరిపురం రాజలింగం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, వివిధ సత్సంగాల సభ్యులు పాల్గొన్నారు. గురువారం సందర్భంగా 500 మంది అన్నప్రసాదంలో పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ సాయినామ సప్తహంలో పాల్గొంటున్నారు.

## ఉత్తర తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశం



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో గల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లో 2025-26 వానకాలం యాసంగి సమావేశం గురువారం రోజున నిర్వహించారు ఈ సమావేశంలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాలోని శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అనుబంధం జాతీయ సంస్థల ప్రతినిధులు అభ్యుదయ రైతులు జిల్లా అధికారులు వ్యవసాయ యూనివర్సిటీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు గత వానకాలం యాసంగి సీజన్లో చేసిన పరిశోధనలు రాబోయే రోజుల్లో విస్తరణ తీరును రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పరిశోధనల గురించి సమీక్షి ంచడం జరిగింది.

## పురుగు మందు త్రాగి యువకుడు మృతి

...ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం,ప్రభాత వార్త:

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని చిరుతపల్లి గ్రామం లో పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం చిరుతపల్లి గ్రామం లో చేలే మధు తండ్రి రమణయ్య, వయసు (31)కులం కోయ, వృత్తి కూలి,అనే యువకుడు నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడు.తన తండ్రి చిన్న తనంలో నే మరణించాడు. కుటుంబ సభ్యులు ఎవరు చెప్పిన మాట వినే వాడు కాదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. గత ఎనిమిది సంవత్సరాల క్రితం తాగిన మైకం లో పురుగు మందు తాగి భద్రాచలం ఏరియాలో ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు.తల్లి కూలి పనికి వెళ్లిన సమయం లో10:30 గంటలకు మద్యం మత్తులో గుర్తు తెలియనిపురుగు మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులలో ఒకరైన తన బావ కోర్స సందీప్, వెంటనే 108 ద్వారా మండల కేంద్రం లోని ప్రభుత్వ దవాఖాన కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ములుగు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుంటే శాంతి నగర్ గ్రామం దాటాక పల్స్ రేటు పడి పోవడంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ డాక్టర్ మృతుడు మార్గం మధ్యలో ప్రాణం పోయినట్లు నిర్ధారించారు.మృతుని తల్లి చేలే సుగుణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.చేలే మధు కి తల్లి,అన్నయ్య,తమ్ముడు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## అరుణోదయ కళాకారుని పరామర్శించిన ముంజల

**ములుగు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ప్రజా కళాకారుడు అరుణోదయ రాష్ట్ర నాయకులు బి కె బొడ్డు కుమారస్వామి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బి కే కళాకారున్ని పరామర్శించిన మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ముంజల బిక్షపతి గౌడ్ అంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని ఆదివాసి దళిత బహుజన గిరిజన గ్రామాలలో తన ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచినారు. అనేక సమస్యల పైన పోరాడిన ఉద్యమకారుడు బి కే తెలంగాణ ఉద్యమకారుడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆటపాట ద్వారా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట్లు లో ప్రముఖ పాత్ర పోషించినారని మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కళాకారులు కోలుకొని వెంటనే ప్రజా క్షేత్రంలోకి రావాలని ముంజల బిక్షపతి గౌడ్ కోరుకుంటున్నారు ఒక కాలు తీసివేయడం జరిగినదని ముంజాల అన్నారు. కళాకారున్ని బి.కె ని ఆదుకోవాలని ముంజాల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు.

## గంజాయి మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఉమ్మడి జిల్లా ఆర్ ఎన్ సి సి డీఎస్పీ ఉపేందర్

గొల్లపల్లి ప్రభాతవార్త :

విద్యార్థులు గంజాయి మరియు మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్ ఎన్ సి సి డిఎస్పి ఉపేందర్ పేర్కొన్నారు. మండలంలోని చిల్వాకోడూర్ ఉన్నత పాఠశాలలో గంజాయి ,మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సు ను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి రాము, ఆర్ ఎన్ సి సి డీస్పీ ఉపేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గంజాయి మరియు మత్తుపదార్థాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అటువంటి చర్యలు ఎవరు చేపట్టినా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం అందించాలన్నారు.గంజాయి మత్తుపదార్థాల నియంత్రణపై రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన కరపత్రాన్ని



అందించారు.మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన పోస్టర్ డ్రాయింగ్ చేసినందుకు ఆర్ ఎన్ సి సి సిబ్బంది వెయ్యి , గొల్లపల్లి పోలీస్ సిబ్బంది 1500 రూపాయలు నగదు పారితోష్కాన్ని అందజేసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. తోటి విద్యార్థుల్లో చైతన్యం నింపేలా మత్తు పదార్థాల కరపత్రం ప్రశంసనీయంగా ఉందని విద్యార్థిని సమన్వి ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్ ప్రశాంతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్త రేషన్ కార్డులపై ప్రధానమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలి

### సొమ్మొకరిది,సోకు ఒకరిది అన్నట్లు ఉందని విమర్శ, తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన మండల బిజెపి నాయకులు,

ఎండపల్లి, ప్రభాతవార్త

,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను ముద్రించాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో తహశీల్దార్ రవికాంత్ కు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారత ఆహారభద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్ల సబ్సిడీ ఇచ్చి,ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణీ చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం గొప్ప అని చెప్పుకోవడం సొమ్ము ఒకరిది ,సోకు ఒకరిది అన్నట్లుగా ఉందని విమర్శించారు ,గత కరోనాకాలం ( 5 సంవత్సరాలు) నుండి ఇప్పటివరకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాన్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణలోని మూడు కోట్ల 50 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం తరఫున నెలకు ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో బియ్యం జోడించి వారే ఆరు కిలోల బియ్యం ఇస్తున్నట్లు చెప్పుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి, ఫోటో, సంబంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు, ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని ఎండపల్లి మండల శాఖ బిజెపి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రతి రేషన్ షాప్ డీలర్ ఏర్పాటు చేసే ఫ్లెక్సీ పై నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కు వినతి పత్రం



అందించారు, అలాగే మండలంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసే ప్రతి చోట ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని లేనట్లయితే తామే ప్రధానమంత్రి ఫోటోను ఫ్లెక్సీ రూపంలో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు, అలాగే డీలర్ల వద్ద ఇచ్చే ప్రతి రసీదు పైన కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత అనేది ముద్రణ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మంచి కట్ల రవి, పొన్నం నరేష్, మండల ఉపాధ్యక్షులు గోపన వేణి గంగా చలం ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగుండ దివాకర్ ,మీడియా కన్వీనర్ జెల్ల శ్రీనివాస్, కార్యదర్శులు మేడిపల్లి రమేష్, పొన్నం కిరణ్ పానుగంటి మనోహర్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ముచ్చర్ల రాజు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు జువ్వి వెంకటేష్, సీనియర్ నాయకులు ఏలేటి భాస్కర్ రెడ్డి, తీగుళ్ల నరసింహారెడ్డి, మూల ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు

## నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా భావిస్తున్నా.

### శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ.

ధర్మపురి ప్రభాతవార్త



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా భావిస్తున్నానని అనంతపూర్ లోని విరుపాక్ష మఠం కు చెందిన శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ గురువారం దర్శించుకున్నారు. స్వామీజీ ఆలయంలోనికి రాగానే అర్చకులు,అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు స్వామివారి శేష వస్త్రం తో పాటు, చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

,ఎండపల్లి ప్రభాతవార్త,



మండలంలోని గుల్లకోటలో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి , సందర్భంగా శివాజీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో యువత కమిటీ సభ్యులు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత చరిత్రలో మహనీయుడు గా ఛత్రపతి శివాజీ మహారాజ్.తన సైనిక పరాక్రమం, ధైర్యసాహసాలకు ప్రతిరూపమైన ఛత్రపతి శివాజీ మహారాజ్ అజేయ స్ఫూర్తి దార్శనిక నాయకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు,అభిమానులు ఘన నివాళులు అర్పించారు.

## పేద మహిళ కుటుంబానికి సాయం.

ధర్మపురి ప్రభాతవార్త



పేదరికంతోపాటు వివిధ సమస్యలతో బాధపడుతున్న ఓ నిరుపేద మహిళల కుటుంబానికి స్థానిక లక్ష్మీ నరసింహ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం సాయం అందిం చారు.భూలక్ష్మి భర్త కొంతకాలం నుండి పక్షవాతంతో బాధపడుతుండగా, కుటుంబ పోషణ భారంగా మారింది. దాంతో సదరు పేద కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ సభ్యులు రెండు నెలలకు సరిపడు కిరాణా సామాగ్రిని ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు. రంగు బుచ్చన్న, రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్ , కొరిడె కిరణ్ కుమార్, కొండ వినయ్, శేగంటి శివ, పాలెపు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

గొల్లపల్లి ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆద్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు.కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమురయ్య అని కీర్తించారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు సామల వీరస్వామి,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల్ల జలంధర్,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, పొలగాని నాగయ్య ,గడ్డం గంగాధర్ , అందే లక్ష్మణ్,పొలగాని ఉమేష్ ,జడల లక్ష్మణ్ పాల్గొన్నారు

## లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవాలి

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూ రి నర్ష గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నిసార్లు ఓడిన పార్టీనేనమ్ముకొని ఉన్న నేకాంగ్రెస్ పార్టీ మండధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంత మంచి నేత మంత్రి చేయాలని ప్రజలందరూ కోరుకుంటున్నామన్నారు మంత్రి పదవి ఇవ్వాలని పేర్కొన్నారు ఎస్సీ సామాజిక వర్గంలో మంత్రి పదవి రేసులో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి పదవి అర్హతలో ముందంజలో ఉన్నట్లు ప్రజలందరూ అనుకుంటున్నారు అదే మాట వాస్తవం అయితే బాగుంటుందని కోరుకుంటున్నామన్నారు తప్పకుండా ఆయనకు మంత్రి పదవి రావాలని అన్నారు ఇది పేద ప్రజల కోరిక అని అన్నారు. గత ఎన్నికల్లో రాజ్యాంగ బద్ధంగా గెలిచినప్పటికీ అప్పుడున్న అధికారుల తప్పిదం వల్ల ఓడిపోయారని అయినప్పటికీ మా నాయకుడు లక్ష్మణ్ కుమార్ ప్రజల మధ్యనే ఉండి సేవ చేశారని ఆయన చేసిన కృషిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని ప్రార్థించారు

## స్నేహితుడి కుటుంబానికి చేయూత, 36000,ఆర్థిక సాయం అందించిన స్నేహితులు,

ఎండపల్లి,ప్రభాతవార్త,

తనతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు హఠన్మరణం చెందగా అతని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు.మండలంలోని కొత్తపేటకు చెందిన కడబండి బక్కయ్య ఇటీవల హఠన్మరణం చెందాడు. దీంతో అతని కుటుంబం ఇంటిపెద్ద దిక్కును కోల్పోయింది. అతనికి భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నేపథ్యంలో 1987 88 ఎస్సెస్సి బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు , సమావేశమై మరణించిన స్నేహితుడి కుటుంబానికి తమవంతుగా చేయూత నందించాలని నిర్ణయించుకున్నారు.దీంతో వారంత తోచిన రీతిలో ఆర్థికసాయం అందించారు. గురువారం మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం సేకరించిన రూ.36 వేలు జమ చేసి,అందులో 35 వెయిల రూపాయలు నగదును చిన్న కూతురి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి, డిపాజిట్ బాండ్ ను భార్య సుమలతకు అందజేశారు. అదేవిధంగా కుటుంబ ఖర్చులకు గాను 1000 రూపాయలు అందించి, స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు,కాగా మానవ సంబంధాలు దూరమవుతున్న ఈ తరుణంలో,స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులను పలువురు అభినందిస్తున్నారు ,ఈ కార్యక్రమంలో బిడారి మొండయ్య అమరపల్లి నారాయణ నడిగట్టు అంజయ్య, బొడ్డు రాజేశం, కోసన ప్రభాకర్ బుద్ధి రమేష్ దానశెట్టి కిషన్,శంకర్,పెసర స్వామి,గరుడ లచ్చయ్య, సత్యనారాయణ రావు, ఎర్రయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలి**

**జిల్లా బి గీతే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వరల్డ్ టాప్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా అధికారులకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ గీతే మహేష్ సూచించారు. గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందుతులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు . పోక్సో, ఎస్సి , ఎస్టి గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు . ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారద ర్శకంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సైబర్ కేసులపై దృష్టి సారించి సాంకేతికత వినియోగించుకొని కేసులను చేధించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో, పట్టణలలో ప్రజలకు, యువత సైబర్ నెరలపై, బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ వాళ్ళ కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, నాగేశ్వరావుఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రధాత, ..రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను గురువారం ..వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో... ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించి, పలు కీలక అంశాలు చర్చించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గం మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించాలని, వాటిని ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ సంఖ్య పెంచాలని, కార్మికులకు ఉపాధి హామీ కూలీ వేతనాలు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పై అధిక దృష్టి సాధించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీల వివరాలు ట్రాకింగ్ పకడ్బందీగా జరగాలని అన్నారు. 102 వాహనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్భిణీ స్త్రీలను చెకింగ్ కు తీసుకొని రావాలని అన్నారు. దయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఔట్ పేషెంట్ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్ రీజిస్టర్ పక్కాగా మెయింటేన్ చేయాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్సిడి నిర్ధారణ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు ఆంగ్లం, చదవడం, రాయడం తప్పనిసరిగా



రావాలని, చిన్న చిన్న గణిత లెక్కలు చేయాలని, ఆ దిశగా నూతన రీతిలో విద్యార్థులకు బోధన జరగాలని అన్నారు. మండలి రెవెన్యూ అధికారి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేణు మాధవ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం మరింత సురక్షితం

**- ట్రాఫిక్ నియంత్రణ భద్రత సామాగ్రి, బ్రీత్ అనలైజర్ పరికరాలు పోలీస్ స్టేషన్లకు అందించిన జిల్లా ఎస్పీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో, ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలుపరుచటకు రాష్ట్ర డిజిపి కార్యాలయం నుంచి వచ్చిన అధునాతన పరికరాలు ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్ , ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్ట్ జాకెట్స్, బ్రీత్ అనలైసర్స్, ఎల్ఈడి బటన్స్, బొల్లార్డ్స్, రేడియం టేప్ రోలర్స్, డిజిటల్ వీడియో కెమెరాస్, ఫోల్డెడ్ బారికెట్స్, పరికరాలను జిల్లా ఎస్పీ గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో వివిద పోలీస్ స్టేషన్ ల అదికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ .... జిల్లా లో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్/పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. అదే విదంగా బందోబస్తు సమయంలో ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్ ఎంత ఉపయోగపడుతాయని అన్నరు. ఈ యొక్క కార్యక్రమ లో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, మరియు డిసిఆర్బి, ఎస్ బి, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మరియు సి.ఐ లు ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గురువారం తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం సర్కారుకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. నేటి సమాజానికి దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని, నిరంకుశ



పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.

# ఆస్తిపన్ను వసూలులో అవార్డు అందుకున్న కమిషనర్ మోహన్

మెటపల్లి, ప్రభాతవార్త:




మెటుపల్లి మున్సిపాలిటీ లో ఆస్తి పన్ను వసూలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మొదటి 10 మున్సిపాలిటీలలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు, ప్రశంసా పత్రాన్ని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చేతుల మీదుగా గురువారం హైదరాబాద్ లో మున్సిపల్ కమిషనర్ తొగిటి మోహన్ అందుకున్నారు. 202425 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను వసూలు లో మెట్ పల్లి మున్సిపాలిటీ లో రూ. 3.94 కోట్లకు గానూ, రూ 3.50 కోట్లు వసూలు చేసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ హైదరాబాద్ లో జరిగిన సమావేశ కార్యక్రమంలో గౌరవ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, టి.కె శ్రీదేవి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ కు అవార్డు, ప్రసంసా పత్రం అందచేశారు.

# గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎస్సీ సబ్ ప్లాంట్ కింద, అదేవిధంగా ఈ జి ఎస్ నిధులు, గ్రామపంచాయతీ నిధులతో సహా 49.50 లక్షల రూపాయలతో గ్రామంలో ప్రజల మౌలిక వసతుల కొరకు గురువారం శంకుస్థాపన చేసినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఓదెల మండల కేంద్రంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్, ఎస్.డి.ఎఫ్ మరియు పలు గ్రాంట్ల ద్వారా నూతన సీసీ రోడ్ల నిర్మాణం అలాగే స్పెషల్ రిపైర్స్ స్కూల్ కిచెన్ షెడ్స్ మరియు హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం మొత్తం రూపాయలు 49.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి గురువారం శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశామని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు, మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య,



మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ పిట్టల రవికుమార్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి ,బోడకుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపతి సదానన్ద పడాల రాజు పచ్చిమట్ల శ్రీనివాసు గౌడ్ వంగ రాయమల్లు నాగపురి రవి చింతం కుమారస్వామి కొండ్ర లక్ష్మణ్ దాసరి కోటి మార్క సతీష్ రావల్లి రాజయ్య సూత్రాల శ్రీనివాస్ రాచర్ల రాకేష్ గడి గొప్పు ల సంతోష్ ,రెడ్డి రజినీకాంత్, మీనుగు సంతోష్ చొప్పరి రాజయ్య పుప్పాల శంకర్ రాగిడి రవీందర్ రెడ్డి అమ్ముల బిక్షపతి యాదవ్ బైరి రవి, ఢిల్లీ శెంకర్,, లు మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.